1
నవతెలంగాణ
మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట
సోమవారం 15 మే 2023



మోడీ ప్రభుత్వానికి గుణపాఠం తప్పదు

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు అతిమేల మాణిక్

నవతెలంగాణ-నారాయణఖేడ్

ప్రజా వ్యతిరేక విధానాలను అనుసరిస్తున్న కేంద్ర మోడీ ప్రభుత్వానికి గుణపాఠం తప్పదని.. వచ్చే జనరల్ ఎన్నికల్లో దేశవ్యాప్తంగా మోడీ ప్రభుత్వాన్ని ప్రజలు గద్దె దించుతారని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు అతిమేల మాణిక్ అన్నారు. నారాయణఖేడ్‌లో ఆదిఆరం జరిగిన సీపీఐ(ఎం) ఏరియా కమిటీ సమావేశానికి మానిక్ హాజరై మాట్లాడారు. కేంద్రంలోని మోడీ ప్రభుత్వం ప్రజలకిచ్చిన హామీలు ఏ ఒక్కటి అమలుకు నోచుకోలేదన్నారు. దీనికితోడు పెట్రోల్, డీజిల్, గ్యాస్ నిత్యవసర సరుకుల ధరలు పెంచి సామాన్యులపై పెద్ద ఎత్తున భారాలు వేసిందన్నారు. ప్రభుత్వ రంగ సంస్థల ప్రయివేటీకరణ, రాజ్యాంగంపై దాడి, రిజర్వేషన్ల ఎత్తివేత రైతు, కార్మికులకు వ్యతిరేక చట్టాలు తెచ్చిందన్నారు. సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని ఇవ్వకుండా యువకులకు మోసం చేయడం వంటి అనేక ప్రజా వ్యతిరేక విధానాలకు మోడీ ప్రభుత్వం పాల్పడిందన్నారు. దేశ సంపదను కొల్లగొట్టి అంబానీ, ఆదానీలకు కట్టబెట్టిందన్నారు. ప్రజల్లో వస్తున్న సంతప్తిని కప్పిపుచ్చేందుకు కులం, మతం ప్రాంతం పేరుతో ప్రజల మధ్యన విద్వేషాలు రెచ్చగొట్టి పబ్బం గడపాలని చూస్తుందన్నారు. మోడీ ప్రభుత్వ హయాంలో అవినీతి, పేదరికం, దారిద్ర్యం, నిరుద్యోగం తాండవిస్తున్నాయన్నారు. కర్ణాటకలో గెలిచేందుకు మత విద్వేషాలను పెద్ద ఎత్తున రెచ్చగొట్టిందన్నారు. అయినా కర్ణాటక ప్రజలు వాటిని పట్టించుకోకుండా బీజేపీకి తగిన గుణపాఠం చెప్పారన్నారు. ప్రజా సంక్షేమం పట్టించుకోని బీజేపీ ప్రభుత్వాన్ని వచ్చే జనరల్ ఎన్నికల్లో ప్రజలు గద్దె దింపుతారన్నారు. నారాయణఖేడ్ ప్రాంతంలో పరిశ్రమలు ఏర్పాటు చేసి నిరుద్యోగ యువకులకు ఉపాధి అవకాశాలు కల్పించాలన్నారు. ఎన్నికల సందర్భంగా పార్టీలు హామీలు ఇవ్వడం తప్పు చేసిందేమీ లేదని అన్నారు. ఉద్యోగాలు లేక నిరుద్యోగులు చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నా పట్టించుకునే వారే కరువయ్యారని ఆరోపించారు. ఇక్కడ పరిశ్రమలు నెలకొల్పి నిరుద్యోగ యువకులకు ఉపాధి అవకాశాలు కల్పించాలని, వలసలు నివారించాలని డిమాండ్ చేశారు. సీపీఐ(ఎం) చేపట్టే ఉద్యమంలో ప్రజలు కలిసి రావాలన్నారు. పార్టీ నారాయణఖేడ్ ఏరియా కమిటీ కార్యదర్శి చిరంజీవి, నాయకులు కొఠారి నరసింహులు, గణపతి, శంకర్ సంతోష్ రెడ్డి, రమేష్ అరుణ్ సతీష్ తదితరులు పాల్గొన్నారు.

వీవోఏల సమస్యలు పరిష్కరించాలి

సీఐటీయూ మండల కార్యదర్శి అమ్ముల బాల్ నర్సయ్య

నవ తెలంగాణ కొండపాక

వీవోఏల సమస్యలు పరిష్కరించాలని సీఐటీయూ మండల కార్యదర్శి అమ్ముల బాల్ నర్సయ్య అన్నారు. వీవోఏలను సెర్ప్ ఉద్యోగులుగా గుర్తించాలని, ఉద్యోగ భద్రత, ఇన్సూరెన్స్, తదితర సమస్యల పరిష్కరించాలని నిర్వహిస్తున్న పోరాటానికి సీఐటీయూ మండల కార్యదర్శి అమ్ముల బాల్ నర్సయ్య మద్దతు తెలిపారు. ఆదివారం సమ్మె శిబిరాన్ని సందర్శించి వారికి సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వీవోఏలకు కనీస వేతనం రూ.26 వేలు అమలు చేయాలన్నారు. గ్రామాలలో మహిళల చేత గ్రూపులు, సంఘాలు ఏర్పాటు చేయడంలోను, ప్రభుత్వం అందించే ప్రతి పథకాన్ని ప్రభుత్వానికి మహిళలకు మధ్య వారధిగా ఉంటూ పని చేస్తున్నారని గుర్తు చేశారు. గత ప్రభుత్వాలు ఇచ్చిన ఇన్సూరెన్స్ సౌకర్యాన్ని రద్దు చేయడం ఏమిటని ప్రశ్నించారు. వీవోఏలకు రూ.10 లక్షల సాధారణ, ఆరోగ్య బీమా కల్పించాలన్నారు. మహిళా సంఘాల సభ్యులకు రూ.5 లక్షలు కల్పించాలని, మహిళలకు ఇచ్చిన రుణాలు మాఫీ చేయాలని డిమాండ్ చేశారు. సమస్యలు వెంటనే పరిష్కరించకపోతే పోరాటాలను ఉధృతం చేస్తామని ప్రభుత్వానికి హెచ్చరిక చేశారు. కార్యక్రమంలో చంద్రకళ, లక్ష్మి,మహాలక్ష్మి,భాగ్యశ్రీ, తలపాక కిష్టయ్య,శంకర్, యాదవ రెడ్డి,దొమ్మాట యాదయ్య,సందీప్, నాగరాజు,తదితరులు పాల్గొన్నారు



సమ్మె చేస్తున్న వీవోఏలకు సంఘీభావం చెబుతున్న సీఐటీయూ మండల కార్యదర్శి అమ్ముల బాల్ నర్సయ్య

పార్ట్-బికి బదులుగా క్వశ్చన్ పేపర్ అటాచ్

- తొందరపాటులో పదో తరగతి విద్యార్థి పొరపాటు
- గమనించకుండా సీల్ చేసిన ఇన్విజిలేటర్
- ఫలితాలు రాకపోవడంతో.. విషయం వెలుగులోకి

నవతెలంగాణ-మునిపల్లి: ఇటీవల జరిగిన పదో తరగతి పరీక్షల్లో ఇన్విజిలేటర్ నిర్లక్ష్యం ఒక విద్యార్థి ఫలితం ఆగిపోవడానికి కారణమైంది. పార్ట్ బి పేపర్ జతచేయకుండా ఆరోజు జరిగిన ప్రశ్న పత్రాన్ని జత చేయడంతో విద్యార్థి ఫలితం ఆగిపోయింది. వివరాల్లోకి వెళితే.. సంగారెడ్డి జిల్లా మునిపల్లి మండలంలోని మల్లికార్జునపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన పడకంటి మల్లికార్జున అనే విద్యార్థి ఆదర్శ పాఠశాల మునిపల్లి మండల కేంద్రంలో వార్షిక పరీక్షలు రాశారు. అయితే సామాన్య శాస్త్రం పరీక్ష రోజున బయాలజీకి సంబంధించిన ప్రశ్నాపత్రానికి పార్ట్ బి జవాబు పత్రాన్ని జతచేయకుండా ఆరోజు జరిగిన ప్రశ్న పత్రాన్ని జత చేసి ఇన్విజిలేటర్‌కి ఇచ్చాడు. ఇదంతా గమనించని ఇన్విజిలేటర్ నిర్లక్ష్యంగా మూల్యాంకనానికి పంపాడు. ఇంటికి వెళ్లాక తరగతి బయాలజీ బోధించిన ఉపాధ్యాయుడు పరీక్ష రాసిన విధానంపై అడగ్గా.. పార్ట్ బి రాసిన పత్రం జత చేయకుండా ప్రశ్నాపత్రాన్ని జత చేసినట్టు తెలిపాడు. దీంతో ఆ విషయం సదరు ఉపాధ్యాయుడి ద్వారా తెలుసుకున్న పరీక్షా కేంద్రం వారు మరుసటి రోజు విద్యార్థిని పిలిపించుకుని పార్ట్ బీ పత్రాన్ని తీసుకొని.. తాను తప్పు చేసానని, నేనే బాధ్యుడిని అనే విధంగా విద్యార్థి దగ్గరి నుంచి ఒప్పంద పత్రం రాసుకున్నారు. తీరా ఇటీవల వార్షిక పదో తరగతి వార్షిక ఫలితాలు రావడంతో పార్ట్ బి జత చేయని కారణంగా విద్యార్థి యొక్క ఫలితం ఆగిపోయింది. ఇన్విజిలేటర్ నిర్లక్ష్యం వల్లనే తమ కుమారుడి ఫలితం ఆగిపోయిందని న్యాయం చేసి తగు చర్యలు తీసుకోవాలని తండ్రి బసవరాజ్ విజ్ఞప్తి చేస్తున్నారు.

ప్రయివేటు ప్రచారం షురూ

- విద్యార్థుల వేటలో ప్రయివేటు విద్యాసంస్థలు
- బ్యానర్లు, ఫ్లెక్సీలు ఏర్పాటు చేసి ప్రచారం
- ఇంటింటికి తిరుగుతూ అడ్మిషన్లు
- పదో తరగతి విద్యార్థులపై గురి

పదో తరగతి, ఇంటర్ ఫలితాలు వెలువడుదే తరువాయి... వివిధ రూపాల్లో ప్రయివేటు విద్యాసంస్థలు అడ్మిషన్ల కోసం ప్రచారం ప్రారంభించాయి. తమ విద్యా సంస్థల్లో విద్యార్థులను చేర్పిస్తే మంచి భవిష్యత్ ఉంటుందని వివరిస్తున్నారు. తమ కళాశాలల్లో చేర్పిస్తే ఎలాంటి సదుపాయాలు, సౌకర్యాలు కల్పిస్తున్నారో విద్యార్థుల తల్లిదండ్రులను కలిసి నమ్మబలుకుతున్నారు. అదే విధంగా ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలు కూడా ప్రచారానికి సిద్ధమవుతున్నాయి

నవతెలంగాణ జోగిపేట

'సార్... మేం ఫలానా కళాశాల, పాఠశాల నుంచి వస్తున్నాం. మీ అబ్బాయిని, అమ్మాయిని మా విద్యాసంస్థల్లో చేర్పించండి. మీరు ఇప్పుడే రిజిస్టర్ చేయించుకుంటే ఫీజులో డిస్కౌంట్ ఉంటుంది' అని ఇంటింటికి తిరుగుతూ విద్యార్థుల తల్లిదండ్రులను ఉక్కిరిబిక్కిరి చేస్తున్నాయి ప్రయివేటు విద్యాసంస్థలు. తమ విద్యాసంస్థలో మంచి భవిష్యత్తు ఉంటుందని పదో తరగతి, ఇంటర్ ఫలితాలు వెలువడిన అనంతరం ఆయా విద్యా సంస్థలవారు ప్రచారం చేస్తున్నారు. కొందరు పదో తరగతి ఫలితాలు రాకముందు నుంచే ప్రచారం చేస్తున్నారు. ఇటీవల పదో తరగతి ఫలితాలు వచ్చిన తర్వాత విద్యార్థుల తల్లిదండ్రులకు ఆయా కళాశాల నుంచి విపరీతమైన ఫోన్లు వచ్చి, ఆఫర్లు కూడా ఇస్తున్న సందర్భాలున్నాయి. అందోలు నియోజకవర్గంలోని జోగిపేట, సంగారెడ్డి, హైదరాబాద్ తదితర ప్రాంతాల కళాశాలల నుంచి విద్యార్థుల తల్లిదండ్రులకు ఆఫర్స్ ఇస్తున్నారు. కళాశాలల మధ్య నెలకొన్న తీవ్ర పోటీ కారణంగా సాధ్యమైనంత త్వరగా అడ్మిషన్లు పూర్తయ్యేలా ముందస్తు జాగ్రత్తలు తీసుకుంటున్నారు. విద్యా వ్యాపారంతో ప్రైవేటు విద్యాసంస్థలు ముందస్తు అడ్మిషన్లు ప్రారంభించాయి.



విద్యార్థుల చిరునామా ఆధారంగా వారి సిబ్బంది తల్లిదండ్రులను కలుస్తున్నారు. బస్సు సౌకర్యం కూడా ఉంటుందని చెబుతున్నారు.

ప్రైవేటు టీచర్లతో ప్రచారం

నియోజకవర్గం పరిధిలోని జోగిపేట పట్టణంలో ఆయా విద్యా సంస్థలువారి వారి టీచర్లతో ప్రతి రోజు అడ్మిషన్ల కోసం ఇంటింటి ప్రచారం చేయిస్తున్నారు. యాజమాన్యాలు ప్రతిరోజు ఉదయం సాయంత్రం ఒక ప్రాంతంలో బృందాలుగా ఏర్పడి ఆయా విద్యా సంస్థలకు చెందిన కరపత్రాలు పంచుతూ తమ సంస్థలో అడ్మిషన్లు తీసుకోవాలని వివరిస్తున్నారు. వివిధ రాయితీలు కూడా ఇస్తామని విద్యార్థుల తల్లిదండ్రులను ఆకర్షించే ప్రయత్నం చేస్తున్నారు. ఆయా పాఠశాలలు, కళాశాలలకు చెందిన ఫ్లెక్సీలు, బ్యానర్లు జోగిపేట మున్సిపాలిటీ తోపాటు ఆయా గ్రామాలలో ఏర్పాటు చేసి ప్రచారం చేస్తున్నారు.



ఉక్కిరి బిక్కిరి అవుతున్న విద్యార్థుల తల్లిదండ్రులు

ప్రైవేట్ పాఠశాలల, కళాశాలలో నుంచి ప్రతిరోజు వస్తున్న ఫోన్ కాల్స్‌తో విద్యార్థుల తల్లిదండ్రులు ఒక్కిరిబిక్కిరి అవుతున్నారు. ఏ పాఠశాలలో.. ఏ కళాశాలలో పిల్లలను వేస్తే స్టడీ బాగుంటుందని పక్కవారిని, బంధువులను అడిగి తెలుసుకుంటున్నారు. యాజమాన్యాలు ఇచ్చే డిస్కౌంట్లకు కొంతమంది ఆకర్షితులు అవుతున్నారు. ఇప్పటికే విద్యార్థులను తీసుకెళ్లి వారి ఆధార్ కార్డు, విద్యార్థుల పత్రాలు సమర్పించి వచ్చారు.

ప్రభుత్వ పాఠశాలలు.. కళాశాలలు ప్రచారానికి సిద్ధం

ప్రైవేట్‌కు దీటుగా ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలల అధ్యాపకులు కూడా ప్రచారానికి సిద్ధమవుతున్నారు. పాఠశాల స్థాయిలో బడిబాట కార్యక్రమాన్ని ప్రభుత్వం త్వరలోనే ప్రారంభించనుంది. జూనియర్, డిగ్రీ కళాశాలలో ఇప్పటికే తమ కళాశాలకు సంబంధించిన కరపత్రాలను సిద్ధం చేసుకుని సోషల్ మీడియాలో పెట్టేస్తున్నారు. ఎలాగైనా అడ్మిషన్ల సంఖ్య పెంచేందుకు కృషి చేస్తున్నారు.

పలు వివాహ వేడుకల్లో పాల్గొన్న తన్వీర్



నవతెలంగాణ-జహీరాబాద్

నియోజకవర్గంలో ఆదివారం జరిగిన పలు వివాహ వేడుకల్లో రాష్ట్ర మైనార్టీ కమిషన్ సభ్యులు మహమ్మద్ తన్వీర్ పాల్గొని.. నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఎస్ కన్వెన్షన్‌లో అంగరంగ వైభవంగా జరిగిన డిక్కీ జోనల్ కోఆర్డినేటర్ ఎల్ జనార్ధన్ కూతురు వివాహానికి, కుప్ప నగర్ ఎక్స్ రోడ్ పాటిల్ ఫంక్షన్‌హాల్‌లో జరిగిన వివాహ వేడుకల్లో ఆయన పాల్గొన్నారు. ఆయనతోపాటు జెడ్పీటీసీ విజయ మోహన్ రెడ్డి, సర్పంచులు బొగ్గుల జగదీశ్వర్, శ్రీనివాస్ రెడ్డి, సంగారెడ్డి , కేతకి సంగమేశ్వర మాజీ చైర్మన్ నరసింహారెడ్డి, మాజీ కౌన్సిలర్ నామ రవి కిరణ్, నాయకులు బిజీ సందీప్, రాజేంద్ర సింగ్ ,నవీద్, గోవర్ధన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

ఎంపీ కొత్త ప్రభాకర్‌రెడ్డికి కృతజ్ఞతలు



నవతెలంగాణ రాయపోల్

రాయపోల్ నుండి అనాజిపూర్ వెళ్లే పంచాయతీరాజ్ రోడ్డు పూర్తిగా ధ్వంసం కావడంతో ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి సహకారంతో పునర్నిర్మాణం చేపట్టినందుకు ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేయడం జరిగిందని బీఆర్ఎస్ యువజన విభాగం నాయకులు ఉప్పల భార్గవ్ అన్నారు. ఆదివారం ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డిని కలిసి శాలువాతో సత్కరించి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాయపోల్ మండల కేంద్రం నుండి సిద్దిపేట జిల్లా కేంద్రానికి వెళ్లడానికి అనాజీపూర్ మీదుగా వెళ్లడానికి ప్రధాన రోడ్డు మార్గం. మల్లన్న సాగర్ ప్రాజెక్టు నిర్మాణం చేపట్టినప్పుడు వివిధ గ్రామాల నుండి భారీ వాహనాల ద్వారా మట్టిని తరలించినప్పుడు రోడ్లు పూర్తిగా దంసమయ్యాయని, అప్పటి నుండి రాయపోల్- అనాజీపూర్ గ్రామాల మధ్య రోడ్లు అధ్వానంగా మారడంతో ఈ సమస్యను ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లగానే వెంటనే నిధులు మంజూరు చేపించి రోడ్డు పునర్నిర్మానం చేపట్టారు. రోడ్డు మరమ్మతులు పూర్తయి నూతనంగా తారు రోడ్డు వేయడంతో ప్రయాణికులకు సమస్య పరిష్కారమైందని ఈ రోడ్డు నిర్మాణానికి కృషి చేసిన ఎంపి కొత్త ప్రభాకర్ రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ యువజన విభాగ నాయకులు గురు ప్రసాద్, యాదవరెడ్డి, నవీన్ గౌడ్, కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు.

ప్రమాదవశాత్తు చెరువులో పడి వ్యక్తి మృతి

నవతెలంగాణ దుబ్బాక రూరల్



కాలకృత్యాలు తీర్చుకునేందుకు చెరువు వద్దకు వెళ్లిన వ్యక్తి, ప్రమాదవశాత్తు కాలుజారి చెరువులో పడి మృతి చెందిన ఘటన దుబ్బాక మండలం పద్మనాభుని పల్లి గ్రామంలో శనివారం రాత్రి చోటుచేసుకుంది. దుబ్బాక ఎస్సై బత్తుల మహేందర్ తెలిపిన వివరాలు.... పద్మనాభుని పల్లి గ్రామానికి చెందిన మండల పరశు రాములు (42) మిరుదొడ్డిలోని ఎస్సీ హాస్టల్లో వాచ్మెన్ గా పనిచేస్తూ, భార్య రేనవ్వ, ఇద్దరు కుమారులతో కలిసి జీవనం కొనసాగిస్తున్నాడు. ఈ క్రమంలో శనివారం రాత్రి ఇంట్లో నుంచి బయటకు వెళ్లి, కాల కృత్యాలు తీర్చుకోవడానికి గ్రామ చెరువు వద్దకు వెళ్లాడు. కాలుజారి చెరువులో పడి మృతి చెందాడు . బయటకు వెళ్లిన భర్త ఇంటికి తిరిగి రాకపోయేసరికి, భార్య మరియు బంధువులు ఊరంతా గాలించగా, ఆదివారం ఉదయం చెరువు గట్టు వద్ద పరుశు రాములు బట్టలు, చెప్పులు కనిపించాయి. దీంతో గజఈత గాళ్ళ సాయంతో చెరువులో గాలించగా పరుశరాములు మృతదేహం లభ్యమయింది. వెంటనే సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని, పంచనామా నిర్వహించి శవ పరీక్ష నిమిత్తం దుబ్బాక వంద పడకల ప్రాంతీయ ఆసుపత్రికి తరలించారు. మృతురాలి భార్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

దుర్గమ్మ పండుగకు హాజరైన ఎమ్మెల్యే



నవతెలంగాణ మద్దూరు

మండలంలోని రేబర్తి గ్రామంలో జరిగిన దుర్గమ్మ పండుగకు జనగామ ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి హాజరై అమ్మవారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. బీఆర్ఎస్ నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

బాల కార్మికులతో పనులు చేయించొద్దు



నవతెలంగాణ హుస్నాబాద్ రూరల్

హుస్నాబాద్ పరిసర ప్రాంతాల్లో ఉన్న ఇటుక బట్టీలలో బాల కార్మికులతో పనిచేయించవద్దని హుస్నాబాద్ సిఐ కిరణ్ అవగాహన కల్పించారు. ఆదివారం హుస్నాబాద్ సీఐ కిరణ్, ఎస్ఐ మహేష్ డి సి పి ఓ అధికారులతో కలిసి ఇటుక బట్టీల వద్ద పని చేస్తున్న బాల కార్మికుల తల్లిదండ్రులతో మాట్లాడారు. ఎవరైనా కొత్త వ్యక్తులు సంచరిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. పరిచయం లేని వ్యక్తులతో పిల్లలను బయటకు పంపవద్దని సూచించారు.

పిల్లలను హుస్నాబాద్ పట్టణ పరిసర ప్రాంతాల్లో ఉన్న ప్రభుత్వ పాఠశాలలో చేర్పించి విద్యనభ్యాసంచే విధంగా కృషి చేయాలని తెలిపారు. మహిళల పిల్లలకు రక్షణకు ఉన్న చట్టాల గురించి వివరించారు. బాల కార్మికులతో పని చేయించవద్దని సంబంధిత ఇటుక బట్టీల యజమానులకు సూచించారు.

అక్రమంగా మట్టి తరలిస్తున్న టిప్పర్లు స్వాధీనం



నవతెలంగాణ -పాపన్నపేట

అసైన్డ్ భూమి నుండి అక్రమంగా మట్టి తరలిస్తున్న మూడు టిప్పర్లు, జేసిబిని ఆదివారం గ్రామస్థులు పట్టుకొని పోలీసులకు అప్పజెప్పారు. మండల పరిధిలోని కుర్తివాడ-మిన్పూర్ , శివారులో ఒక జేసిబితో మూడు టిప్పర్ లో మట్టిని నింపి, మెదక్ తరలిస్తుండగా, మిన్పూర్ గ్రామస్తులు, భారాస మండల మైనార్టీ సెల్ అధ్యక్షులు బాబర్ పట్టుకొని పాపన్నపేట పోలీసులకు అప్పగించారు.

పోలీస్‌స్టేషన్ ఎదుట యువకుడి ఆత్మహత్యా యత్నం

- ఒంటిపై పెట్రోల్ పోసుకుని నిప్పంటించుకున్న యువకుడు
- ప్రభుత్వ ఆసుపత్రికి తరలింపు

నవతెలంగాణ జోగిపేట

తనపై స్థానికులు దాడి చేశారని పోలీస్‌స్టేషన్ ఎదుట పెట్రోల్ పోసుకొని నిప్పు అంటించుకున్న సంఘటన ఆదివారం రాత్రి జరిగింది. ఈ సంఘటన వివరాలు ఈ విధంగా ఉన్నాయి. జోగిపేట రిక్షా కాలనీలో నివాసం ఉంటున్న ఖలీల్(40) తనను బసవేశ్వర విగ్రహం వద్ద తనపై కొంతమంది చేసి, ఫోన్ పగలగొట్టారని 100 డయల్‌కు ఫోన్‌చేసి ఫిర్యాదు చేశాడు. వెంటనే జోగిపేట పోలీస్ కానిస్టేబుల్‌లు ఫిర్యాదు చేసిన స్థలానికి వెళ్లారు. గొడవ జరిగిన విషయాన్ని ఆ ప్రాంతానికి చెందిన వారిని ప్రశ్నించగా గొడవ జరిగిన విషయం వాస్తవమే కాని వారెవరో తమకు తెలియదన్నారు. పోలీసులు స్టేషన్‌కు ఖలీల్‌ను తీసుకువచ్చి సర్దిచెప్పి ఉదయం పిలిపిస్తామని చెప్పి పంపించారు. కొద్దిసేపటికే యువకుడు స్టేషన్ ఎదుట తన వెంట తెచ్చుకున్న పెట్రోల్‌ను ఒంటిపై పోసుకొని నిప్పంటించుకొని స్టేషన్‌లోకి పరుగులు తీశాడు. స్టేషన్‌లోనే ఉన్న సీఐ నాగరాజు, ఎస్ఐ సామ్యానాయక్‌లు బయటకు వచ్చి సిబ్బందితో మంటలను ఆర్పి వేశారు. వెంటనే ఆటోలో అతన్ని జోగిపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మెరుగైన చికిత్స కోసం సంగారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.




రోడ్డు ప్రమాదంలో యువకుడికి తీవ్ర గాయాలు

నవతెలంగాణ-చేర్యాల

ట్రాక్టర్ ద్విచక్ర వాహనం ఢీకొని యువకుడికి తీవ్ర గాయాలైన సంఘటన మండల కేంద్రంలో ఆదివారం చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం దూలిమిట్ట మండలం కూటిగల్ గ్రామానికి చెందిన కల్లాటి శ్రీకాంత్ చేర్యాల మండల కేంద్రంలోని ఓ ఫంక్షన్ హాల్ లో జరుగుతున్న వివాహానికి ద్విచక్ర వాహనంపై సిద్దిపేట వైపు నుండి చేర్యాల వైపు వెళ్తూ పాత సాయిరాం ఆసుపత్రి వద్దకు రాగానే సిద్దిపేట వైపు వెళున్న వాటర్ ట్యాంకర్ తో వెళ్తున్న ట్రాక్టర్ కు ద్విచక్ర వాహనం ఢీకొంది. ట్రాక్టర్ కిందికి ద్విచక్ర వాహనం దూసుకెళ్లడంతో వాహనంపై ఉన్న శ్రీకాంత్ కాలు, తలకు తీవ్ర గాయాలయ్యాయి. గమనించిన స్థానికులు హుటాహుటిన చేర్యాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అక్కడి వైద్యుల సూచన మేరకు మెరుగైన వైద్య చికిత్స కోసం సిద్దిపేట ఏరియా ఆసుపత్రికి తరలించారు.





10 జీపీఏ సాధించిన విద్యార్థికి ఎమ్మెల్యే సన్మానం



నవతెలంగాణ-నారాయణఖేడ్

మండలంలోని పల్లుతాండ గ్రామానికి చెందిన చౌహాన్ అమర్‌సింగ్ తగడ్లపల్లి శిశుమందిర్‌లో పదో తరగతి చదువుతూ.. ఇటీవలే వెలువడిన ఫలితాల్లో 10 జీపీఏ సాధించాడు. దీంతో ఆదివారం ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి ఆ విద్యార్థికి తలపాగ పెట్టి.. శాలువాతో సన్మానించి శుభాకంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. విద్యార్థులు మంచిగా చదివి ఉన్నత శిఖరాలు అధిరోహించాలన్నారు. జెడ్పీటీసీ రవీందర్ నాయక్ విద్యార్థికి రూ.5000 ఆర్థిక సాయం అందజేశారు. ఖేడ్ మండల కో-ఆప్షన్ నవాబ్, జగన్నాథ్ పూర్ సర్పంచ్ జైపాల్ రెడ్డి, అంజయ్య గౌడ్, పండరి యాదవ్ తదితర నాయకులు పాల్గొన్నారు.

ఆపదలో ఉన్నవారికి సీఎం సహాయనిధి ఓ వరం



నవతెలంగాణ-జహీరాబాద్

ఆపదలో ఉన్నవారికి ముఖ్యమంత్రి సహాయనిధి ఓ వరం లాంటిదని ఎంపీ బీ.బీ పాటిల్ అన్నారు. జహీరాబాద్ పట్టణానికి చెందిన అనీస్ ఫాతిమా గత కొన్ని రోజులుగా నరాల నొప్పితో బాధపడుతూ నిమ్స్ హాస్పిటల్‌లో చేరారు. ఆర్థిక సాయం కోసం ఎంపి బీ.బీ పాటిల్‌ని సంప్రదించగా.. వెంటనే స్పందించి ముఖ్యమంత్రి సహాయనిధి పథకం కింద రూ.2,50,000 ఎల్‌ఓసిని మంజూరు చేయించారు. ఇందుకు సంబంధించిన చెక్కును ఆదివారం హైదరా బాద్‌లోని తన కార్యాలయంలో అనీస్ ఫాతిమా కుటుం బ సభ్యులకు ఎంపీ అందజేశారు. ఈ సంద్భంగా ఆయన మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి కేసీఆర్ పెద్ద మనసుతో అత్యవస ర పరిస్థితుల్లో రోగులకు అండగా నిలుస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు, దక్షిణ మధ్య రైల్వే బోర్డు సభ్యులు మెంబర్ షేక్ ఫరీద్ తదితరులు పాల్గొన్నారు.



నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే

నవతెలంగాణ-రాయికోడ్

మండల పరిధిలోని హస్నాబాద్ గ్రామానికి చెందిన చాకలి కిషన్, లక్ష్మి దంపతుల కుమారుడు శ్రావణ్ కుమార్, శివలీల వివాహానికి అందోల్ ఎమ్మెల్యే హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో వట్‌పల్లి మార్కెట్ కమిటీ చైర్మెన్ రజనీకాంత్, వరం సొసైటీ అధ్యక్షులు వీరారెడ్డి, నియోజకవర్గ నాయకులు సాయికుమార్, సర్పంచ్ హనుమంతు, బీఆర్ఎస్ మండల ఉపాధ్యక్షులు మల్లేశం కురుమ, మండల యువ నాయకులు ప్రశాంత్ పాటిల్, యూత్ అధ్యక్షులు అంజి, నాయకులు విశ్వనాథ్, నాగరాజు, సంగమేష్ పాల్గొన్నారు.



పార్టీ మండల యూత్ అధ్యక్షుడికి ఎమ్మెల్యే పరామర్శ

నవతెలంగాణ-కల్హేర్

మండల కేంద్రమైన కల్హేర్ గ్రామానికి చెందిన బీఆర్ఎస్ మండల యూత్ అధ్యక్షుడు సంతోష్ తండ్రి పోచబోయిన లక్ష్మయ్య గత రెండు రోజుల క్రితం మృతి చెందాడు. ఈ విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్‌రెడ్డి.. ఆదివారం సంతోష్ ఇంటికి వెళ్లి పరామర్శించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ నర్సింహారెడ్డి, సర్పంచ్ లక్ష్మీ బాలయ్య, రైతుబంధు అధ్యక్షుడు దుర్గారెడ్డి పాల్గొన్నారు.



కేతకిని సందర్శించిన ప్రభుత్వ లెక్చరర్స్ చైర్మెన్

నవతెలంగాణ-ఝరాసంగం

దక్షిణ కాశీగా ప్రసిద్ధి చెందిన శ్రీ కేతకి సంగమేశ్వర స్వామి ఆలయాన్ని ఆదివారం ప్రభుత్వ కళాశాలల లెక్చరర్స్ జెఏసి చైర్మన్ కనక చంద్రం సందర్శించారు. ముందుగా అమృత గుండంలో పాదాచరణ చేసి గర్భగుడిలోని శ్రీ పార్వతి సమేత సంగమేశ్వర స్వామికి మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం ఆలయ అధికారులు పూలమాల, శాలువాతో సత్కరించి తీర్థప్రసాదాలు అందించారు. ఇచ్చిన మాట ప్రకారం తెలంగాణ ప్రభుత్వం ప్రభుత్వ కాంట్రాక్టు లెక్చరర్స్‌ను క్రమబద్ధీకరించడం పై హర్షం వ్యక్తం చేశారు. తమ ప్రభుత్వానికి రుణపడి ఉన్నామన్నారు. రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ ముద్దం సిద్దా రెడ్డి,సిద్దిపేట జిల్లా ప్రధాన కార్యదర్శి దరిపల్లి నగేష్, దేవేందర్‌రెడ్డి, దత్తు తదితరులు ఉన్నారు.



ఎంపీపీ కూతురి వివాహానికి హాజరైన బిక్షపతి

నవతెలంగాణ-జోగిపేట

అందోల్ ఎంపీపీ జోగు బాలయ్య కూతురు శిరీష, దత్తుల వివాహానికి బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు మఠం బిక్షపతి హాజరయ్యారు. ఆదివారం రేగోడు మండలంలోని పోచారం గ్రామంలో జరిగిన వివాహానికి హాజరై వధూవరులను ఆశీర్వదించారు. వీరితోపాటు ఎంపీపీ ఉపాధ్యక్షులు మహేశ్వర్ రెడ్డి, మండల సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు ప్రవీణ్ రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ రజనీకాంత్, మల్లికార్జున్ గుప్తా, డిబి నాగభూషణం, బీఆర్ఎస్ నాయకులు వెంకటేశం, నరసింహారెడ్డి, అనిల్‌రెడ్డి, నాగరాజు తదితరులు హాజరై వధూవరులను ఆశీర్వదించారు.



బైరి సోనీకి క్యాండిల్ ర్యాలీతో నివాళి..

నవతెలంగాణ-జహీరాబాద్

జూనియర్ పంచాయతీ కార్యదర్శి బైరి సోనీ ఇటీవలే ఆత్మహత్యకు పాల్పడడం పట్ల.. జహీరాబాద్ పట్టణంలో శనివారం రాత్రి జూనియర్ పంచాయతీ కార్యదర్శులు క్యాం డిల్ ర్యాలీ నిర్వహించి ఆమెకు నివాళ్లర్పించారు. ఈ సందర్భంగా యూనియన్ నాయకులు మాట్లాడుతూ.. పరీక్షలు పెట్టి మరీ ఎంపిక చేసి.. మూడేండ్లలో పర్మినెంట్ చేస్తానని చెప్పిన ప్రభుత్వం నాలుగేండ్లు దాటినా ఇచ్చిన హామీని అమ లు చేయలేదన్నారు. ఈ క్రమంలో గత కొన్ని రోజులుగా వారు నిరవధిక దీక్ష చేపట్టినా ప్రభుత్వం పట్టించుకో లేదన్నారు. ఈ నేపథ్యంలో ఆత్మహత్య చేసుకుని చనిపోయి ఎన బైరి సోనీ మృతికి ప్రభుత్వమే బాధ్యత వహించాలన్నారు. ఆమె కుటుంబాన్ని అన్ని విధాలు ఆదుకోవాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో ఆందోళన ఉధృతం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జూనియర్ సీనియర్ పంచాయతీ కార్యద ర్శులు, వివిధ సంఘాల నాయకులు పాల్గొన్నారు.



ఘనంగా మాతృ దినోత్సవం

నవతెలంగాణ-సంగారెడ్డి

హెల్పింగ్ హ్యాండ్స్ యూత్ ఆధ్వర్యంలో ఆదివారం మాతృ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మాతృమూర్తులను ఘనంగా సన్మానించి కేక్ కట్ చేయించారు. వారికి శుభాకాంక్షలు తెలిపి పాదాభివందనం చేసి.. దీవెనలు పొందారు. అనంతరం యూత్ అధ్యక్షులు రాహుల్ మాట్లాడుతూ.. ప్రపంచంలో ఎవరూ పంచలేని ప్రేమను హృదయపూర్వకంగా ఒక్క తల్లి మాత్రమే పంచుతుందన్నారు. ఈ కార్యక్రమంలో అఖిల్, రాథోడ్, అనిల్ పాల్గొన్నారు.

కార్యకర్తలకు అండగా బీఆర్ఎస్..





నవతెలంగాణ-కల్హేర్

పార్టీ కార్యకర్తలకు బీఆర్ఎస్ ఎల్లవేళలా అండగా ఉంటుందని ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్‌రెడ్డి అన్నారు. మండలంలోని దేవునిపల్లి గ్రామానికి చెందిన బీఆర్ఎస్ కార్యకర్త కుమ్మరి పుష్పలత గత కొద్ది రోజుల క్రితం రోడ్డు ప్రమాదంలో మృతి చెందింది. దీంతో ఆమె కుటుంబ సభ్యులకు పార్టీ తరపున రెండు లక్షల రూపాయల చెక్కును ఆదివారం నారాయణఖేడ్ ఎమ్మెల్యే మహా రెడ్డి భూపాల్ రెడ్డి వారి ఇంటికి వెళ్లి అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. బీఆర్ఎస్ సభ్యత్వం తీసుకున్న ప్రతీ కార్యకర్తకు పార్టీ నుండి బీమా సౌకర్యం కల్పించి.. పార్టీ అండగా ఉంటుందన్నారు. అనంతరం నూతన నిజాంపేట్ మండలం బాచేపల్లి, కల్వని కుంటతండా గ్రామానికి చెందిన బీఆర్ఎస్ కార్యకర్త మూడవత్ నాన్యా నాయక్ తండ్రి గమ్యా నాయక్ ఇటీవల ప్రమాదవశాత్తు మరణించగా.. మృతుని భార్య ముత్యాలు బాయికి రూ.2,00,000 చెక్కును వారి ఇంటికి వెళ్ళి అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆత్మ చైర్మన్ రాంసింగ్, ఖేడ్ జెడ్పిటిసి రాథోడ్ లక్ష్మీబాయి రవీందర్ నాయక్, నరసింహారెడ్డి, దేవునిపల్లి సర్పంచ్ భర్త భూపాల్, ఎంపీపీ తనయుడు జలంధర్, కల్హేర్ మండల కో ఆప్షన్ ఘని. నారాయనాఖడ్ మండల కో ఆప్షన్ నవాబ్ . కల్హేర్ మండల రైతు బంధు అధ్యక్షులు దుర్గారెడ్డి , పిఎసిఎస్ ఛైర్మెన్ సంగారెడ్డి. బాచేపల్లి సర్పంచ్ పద్మ బాపు రాజ్, కృష్ణ పూర్ సర్పంచ్ కిష్టారెడ్డి, కాల్వనికుంట సర్పంచ్ జ్యోత్స్న రమేష్ పాల్గొన్నారు,

దేవాలయ ప్రతిష్టాపనలో ఎమ్మెల్యే..

మండలంలోని మహదేవ్ పల్లి గ్రామంలో శ్రీ శ్రీ బ్రహ్మశ్రీ డా "శ్రీ మహేశ్వర శర్మ సిద్ధాంతి, గ్రామస్తుల ఆధ్వర్యంలో శ్రీ అభయాంజనేయ పంచయతన నవ గ్రహ, ధ్వజ సహిత, శివ పంచాక్షర జప యజ్ఞ సహిత సంగమేశ్వర ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమం ఆదివారం జరిగింది ఈ కార్యక్రమానికి నారాయ ణఖేడ్ శాసనసభ్యులు మహా రెడ్డి భూపాల్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై స్వామి వారి ఆశీస్సులు తీసుకొని, శివ పంచాయతనం కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పాపయ్యమాజీ సర్పంచ్ హమ్మండ్లు, జెడ్పీటీసీ నరసింహారెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు రాంసింగ్, వైస్ ఎంపీపీ నారాయణ రెడ్డి, పార్టీ మండల మాజీ అధ్యక్షులు నారాయణరావు, రైతుబంధు అధ్యక్షులు దుర్గరెడ్డీ పిఎసిఎస్ చైర్మన్ సంగారెడ్డి ,చంద్రమౌళి సెట్,సంజీవ్ సెట్, సుధాకర్, సాయిలు,నాయకులుతదితరులు పాల్గొన్నారు.



ఘనంగా హనుమాన్ జయంతి వేడుకలు

- పాల్గొన్న ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి

నవతెలంగాణ-పటాన్‌చెరు

హనుమాన్ జయంతిని పురస్కరించుకొని పటాన్‌చెరు పారిశ్రామికవాడలో ఆదివారం హనుమాన్ దేవాలయాలు భక్తులతో కిటకిటలాడాయి. పటాన్‌చెరు పట్టణంలోని జేపీ కాలనీ పంచముఖి వీర హనుమాన్ దేవాలయంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి పాల్గొన్నారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు ఎమ్మెల్యేను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమాల్లో పటాన్‌చెరు కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ విజయ్ కుమార్, నాయకులు దశరథ్ రెడ్డి ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

బాధితులను అన్ని విధాల ఆదుకుంటాం

- రోడ్డు ప్రమాద క్షతగాత్రులను పరామర్శించిన ఎమ్మెల్యే
- మెరుగైన వైద్యం అందించాలని సూచన



నవతెలంగాణ-పటాన్‌చెరు

వివాహ శుభకార్యానికి వెళ్లి తిరిగి వస్తుండగా.. మండలంలోని రుద్రారం గ్రామ సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడి, వివిధ ఆస్పత్రుల్లో చికిత్స పొందుతున్న చిట్కుల్ గ్రామానికి చెందిన బాధితులను పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి ఆదివారం పరామర్శించారు. ప్రతి ఒక్కరి ఆరోగ్య పరిస్థితిని స్వయంగా అడిగి తెలుసుకొని, మెరుగైన వైద్యం అందించాలని వైద్యులకు సూచించారు. ప్రభుత్వపరంగా, వ్యక్తిగతంగా సంపూర్ణ సహకారం అందిస్తామని భరోసా ఇచ్చారు. ప్రమాదంలో మరణించిన కుటుంబాలను అన్ని విధాల ఆదుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ శ్రీశైలం యాదవ్, బీఆర్ఎస్ నాయకులు దశరథ్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి, ఉపసర్పంచ్ విష్ణువర్ధన్‌రెడ్డి, మెరాజ్ ఖాన్, తదితరులు పాల్గొన్నారు.

సోదర భావాన్ని పెంపొందించేందుకే జాతరలు



నవతెలంగాణ-జహీరాబాద్

నాటి కరువు కాలంలో సోదర భావాన్ని పెంపొందించేందుకే మెథడిస్ట్ సంస్థ వారు జాతర నిర్వహించారని.. అదే ఆనవాయితీగా మారిందని జహీరాబాద్ ఎమ్మెల్యే మాణిక్‌రావు, టీపీసీసీ నాయకులు వై.నరోత్తం అన్నారు. జహీరాబాద్ పట్టణంలోని గార్డెన్‌నగర్, అల్లిపూర్ రెవ.జిబి గార్డెన్ మెమో రియల్ మెథడిస్ట్ సెంట్రల్ చర్చి ఆవరణలో ఆదివారం నిర్వహించిన మెథడిస్ట్ 91వ ఉజ్జీవ సభల జాతర ఉత్సవాల ముగింపు కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వారు హాజరై మాట్లాడారు. మూడ్రోజుల పాటు జరిగిన ఈ జాతరకు జహీరాబాద్‌తో పాటు కర్ణాటక, మహారాష్ట్ర నుంచి కూడా భక్తులు పెద్ద సంఖ్యలో రావడం ఎంతో హర్షించదగ్గ విషయమన్నారు. ఇలా అందరూ ఒక దగ్గర కలవడంతో.. ప్రేమ, ఆప్యాయతలు పెరిగి కష్ట సుఖాల్లో ఒకరికొకరు తోడుగా ఉంటారన్నారు. ప్రతి యేడు లాగానే ఈ సంవత్సరం కూడా జాతర నిర్వహణకు అన్ని విధాల సౌకర్యాలను కల్పించామన్నారు. జాతర నిర్వాహకులు డాక్టర్ శరీన్ జాన్, అనంత నవీన్ కుమార్ ,వరాలు ,ఇజ్రాయిల్ బాబి, బాలు తదితరులు పాల్గొన్నారు.

కుటుంబ సభ్యులతో కలిసి వీవోఏల నిరసన

- సమస్య పరిష్కారమయ్యే వరకు పోరాటం ఆగదు : సీఐటీయూ నాయకులు



నవతెలంగాణ-సంగారెడ్డి

సమస్యలు పరిష్కారం కోరుతూ సంగారెడ్డిలో ఐకేపీ వీవోఏలు ఆదివారం కుటుంబ సభ్యులతో కలిసి సమ్మెలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం. నగేష్, సీఐటీయూ జిల్లా కార్యదర్శి జి. సాయిలు మాట్లాడుతూ.. వీవోఏలు తమ న్యాయమైన డిమాండ్ పరిష్కారం కోసం 28 రోజులుగా సమ్మె చేస్తున్నా.. ప్రభుత్వం సమస్యను పరిష్కరించడం లేదన్నారు. రూ.3900 వేతనంతో వారు ఎలా బతుకుతారని.. కనీస వేతనం రూ.26 వేల ఇవ్వాలన్నారు. అలాగే ఇతర సమస్యలూ పరిష్కరించాలని కుటుంబ సభ్యులు రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. 20 సంవత్సరాల నుంచి ప్రభుత్వానికి అనేక సేవలు చేస్తున్నా.. రాష్ట్ర ప్రభుత్వం సమస్యను ఎందుకు పరిష్కరించడం లేదన్నారు. వీవోఏలను సెర్ప్ ఉద్యోగులుగా గుర్తించాలని.. ఉద్యోగ భద్రత కల్పించాలని, బీమా సౌకర్యం కల్పించాలన్నారు. సమస్య పరిష్కారం అయ్యే వరకు ఐక్యంగా వీవోఏలు ఉద్యమించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వీరేశం, అనిత, రాజిరెడ్డి, కాంతమ్మ, యమునా, కవిత, భాగ్యలక్ష్మి, ఉమా, రోమ, ఋషి పాల్గొన్నారు.



జోగిపేట : వీవోఏలు కుటుంబ సభ్యులతో కలిసి ఆదివారం సమ్మె చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. తమను సెర్ప్ ఉద్యోగులుగా గుర్తించి ఉద్యోగ భద్రత కల్పించాలని, కనీస వేతనం అమలు చేయాలని, 10 లక్షల సాధారణ భీమా ఆరోగ్య భీమా సౌకర్యం కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వీఓఏల మండలాధ్యక్షులు మల్లయ్య కార్యదర్శి ఆంజనేయులు కోశాధికారి విజయ వీఓఏలు అనిత, స్వప్న అర్ష అఫ్సర్ భాగయ్య, కవిత అబ్దుల్ ఫహీం, లాయక్, రేణుక, రవి, బాలయ్య సువర్ణ బి అశోక్, వీరమని, వాసవి తదితరులు పాల్గొన్నారు.

వివిధ శుభకార్యాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే



నవతెలంగాణ-కల్హేర్

మండలంలోని కృష్ణాపూర్ గ్రామానికి చెందిన బెల్లపు సాయిలు గారి పిల్లల నూతన వస్త్రాధారణ కార్యక్రమం ఆదివారం స్వగ్రామంలో జరిగింది. ఈ కార్యక్రమానికి నారాయణఖేడ్ ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్‌రెడ్డి హాజరై చిన్నారులను ఆశీర్వదించారు. అనంతరం అదే మండలంలోని అలీఖాన్‌పల్లి గ్రామానికి చెందిన వి.రవి అన్న సర్పంచ్ కే.కిషన్ నాయక్ కూతురు వివాహ కార్యక్రమానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. అంతేకాకుండా మార్డి గ్రామానికి చెందిన మర్గే శేకర్ వివాహ కార్యక్రమంలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించి వివాహ శుభాకాంక్షలు తెలిపారు. తర్వాత అదే గ్రామానికి చెందిన ముప్పరపు రాములు పిల్లల నూతన వస్త్ర ధారణ కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం నిజాంపేట మండలంలోని బాచేపల్లి గ్రామానికి చెందిన మాజీ వైస్ ఎంపీపీ ఏ.అంజిరెడ్డి కుమారుడు, సిర్గాపూర్ మండలంలోని బొక్కస్ గావ్ గ్రామానికి చెందిన కిష్టారెడ్డి కూతురుల వివాహం పిట్లం కేంద్రంలో శ్రీ సాయి ఫంక్షన్ హాల్‌లో జరగ్గా.. ఈ వివాహ కార్యక్రమానికి ఎమ్మెల్యే హాజరై నూతన వధూ వరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమాల్లో సిర్గాపూర్ ఎంపీపీ మహిపాల్‌రెడ్డి, కల్హేర్ జెడ్పీటీసీ నరసింహారెడ్డి, కల్హేర్ ఎంపీపీ తనయులు జలంధర్, కృష్ణాపూర్ సర్పంచ్ కిష్టారెడ్డి, జుజల్‌పూర్ సర్పంచ్ జైపాల్ రెడ్డి, పిట్లం ఎంపీటీసీ, కృష్ణ పూర్ ఎంపీటీసీ అంజయ్య,ఖానాపూర్ సర్పంచ్ గోపాలరెడ్డి, తుర్కపల్లి సాయిరెడ్డి, బీఆర్ఎస్ కంగ్టీ మండలాధ్యక్షుడు గంగారాం, బాన్స్‌వాడ గోపాల్‌రెడ్డి, పండరి తదితరులున్నారు.

కార్మికుల సంక్షేమే సీఐటీయూ ధ్యేయం



నవతెలంగాణ-పటాన్‌చెరు

కార్మికుల సంక్షేమే సీఐటీయు ధ్యేయమని, సీఐటీయూ కార్మిక సంఘం ఉన్నచోటనే కార్మిక చట్టాలు అమలు అవుతున్నట్టు సీఐటీయూ రాష్ట్ర కమిటీ సభ్యులు కే.రాజయ్య అన్నారు. పటాన్‌చెరు పట్టణంలోని శ్రామిక భవన్‌లో ఆదివారం జరిగిన కిర్బీ కార్మికుల సమావేశంలో కే.రాజయ్య మాట్లాడుతూ.. కార్మికులకు రక్షణగా ఉండే ఏకైక కార్మిక సంఘం సీఐటీయు అని అన్నారు. సీఐటియు ఉన్నచోట మాత్రమే హక్కులు, సౌకర్యాలు, వేతన ఒప్పందం, బోనస్, కనీస వేతనాలు ఇప్పించడం జరుగుతుందన్నారు. ఏది కార్మికుల సంక్షేమం కోరేదో కార్మికులందరు ఆలోచించాలని ఆయన కోరారు. సీఐటీయూ లేని పరిశ్రమల్లో.. కార్మికులకు రావాల్సిన హక్కులు, చట్టపరమైన సౌకర్యాలు రావడం లేదని ఆందోళన వ్యక్తం చేశారు. పాలకులు కార్మిక వ్యతిరేక విధానాలు అమలు చేస్తున్నారని విమర్శించారు, సీఐటీయూ ఉండడం ద్వారానే కార్మికులకు అన్ని రకాల చట్టపరమైన హక్కులు సాధించబడుతున్నాయన్నారు. కార్మికులు ఐక్యంగా ఉంటేనే సమస్యలు పరిష్కారం అవుతాయన్నారు. భవిష్యత్తులో కార్మికులు పోరాటాలకు సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో కిర్బీ యూనియన్ జనరల్ సెక్రెటరీ వి.ఎస్ రాజు, నాయకులు తలారి శ్రీనివాస్, లకాన్, శ్యాం సుందర్, ఏడుకొండలు, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

ఐలాపూర్, ఐలాపూర్‌తాండా బాధితులకు న్యాయం చేయాలి

- పెద్దల పోరులో పేదలను బలి చేయడం సరికాదు
- సీపీఐ(ఎం) నాయకులు



నవతెలంగాణ-అమీన్‌పూర్

మండల పరిధిలోని ఐలాపూర్, ఐలాపూర్‌తాండాలోని పేద ప్రజలు నిర్మించుకున్న ఇండ్లను అధికార యంత్రాంగం పెద్ద ఎత్తున కూల్చివేయడం పట్ల నష్టపోయిన బాధితులకు ప్రభు త్వం వెంటనే న్యాయం చేయాలని సీపీఐ(ఎం) పటాన్‌చెరు డివిజన్ ఏరియా కమిటీ కార్యదర్శి నరసింహారెడ్డి, సీఐటీయూ రాష్ట్ర కమిటీ సభ్యులు పాండురంగారెడ్డి డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆదివారం పార్టీ ఆధ్వర్యంలో ఇండ్లు కూల్చివేసిన స్థలాలను వారు పరిశీలించారు. సీపీఐ(ఎం) పార్టీ ఎల్లవేళలా అండగా ఉంటుందని బాధితులకు భరోసా నిచ్చి.. అనంతరం వారు మాట్లాడారు. ఐలాపూర్, ఐలాపూర్‌తాండా గ్రామపంచాయతీ పరిధిలో ఇంత పెద్ద ఎత్తున నిర్మాణాలు జరుగుతుంటే రెవిన్యూ అధికారులు, గ్రామ పంచాయతీ అధికారు లు ఇన్ని రోజులు ఎందుకు మౌనంగా ఉన్నారన్నారు. అధికార యంత్రాంగం పోలీసు బలగాలతో తెల్లవారుజామున పెద్ద ఎత్తున ఇండ్ల నిర్మాణాలను కూల్చివేయడం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు. ఒకవైపు ప్రభుత్వం ఇల్లు లేని నిరుపేదలకు ఇళ్ల స్థలాలు, డబుల్ బెడ్ రూములు ఇస్తామని చెబుతుంటే తిరిగి ప్రభుత్వమే ఈ విధంగా వ్యవహరించడం ఎంతవరకు సబబు అన్నారు. అసలు ఈ కూల్చి వేతల వెనక ఉన్న వారిని గుర్తించి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ పేద ప్రజలకు న్యాయం జరిగేలా వారికి అండగా ఉంటూ పోరాటాలు నిర్వహిస్తామన్నారు. ఈ భూములు ఎవరివి.. ప్రభుత్వ భూముల లేక పట్టా భూములా? ఒకవేళ పట్టా భూములు అయితే ఇక్కడ కొనుగోలు చేసిన ప్రజలకు పొజిషన్ చూపించాలని డిమాండ్ చేశారు. లేదా ప్రభుత్వ భూమి అయితే ఇన్ని వందల ఇండ్లు పెద్ద ఎత్తున నిర్మాణాలు జరుగుతున్నా.. అధికార యంత్రాంగం చూస్తూ చూడనట్లు వ్యవహరించడం ఎంతవరకు సమంజసం అని వారు ప్రశ్నించారు. ప్రభుత్వ భూముల్లో ఇన్ని వందల ఇండ్లు నిర్మాణాలు జరుగుతుంటే వారికి ఇంటి నెంబర్లు కేటాయించడం, విద్యుత్ అధికారులు ప్రతి ఇంటికి విద్యుత్ మీటర్లు కరెంటు సరఫరా ఏ విధంగా ఇచ్చారన్నారు. ఈ కార్యక్రమంలో పటాన్చెరు సిపిఎం పార్టీ పటాన్చెరు డివిజన్ నాని నరసింహారెడ్డి పాండురంగారెడ్డి అమీన్పూర్ మండలం సిపిఎం నాయకులు అర్జున్, శ్రీనివాస్ రెడ్డి జార్జ్, బత్తుల వీరస్వామి జిలాని భాష, తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యలపై ఉద్యమిస్తాం



నవతెలంగాణ-రామచంద్రాపురం

జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు ప్రజా సమస్యలపై ఉద్యమించి వాటి పరిష్కారానికి కృషి చేస్తామని పటాన్‌చెరు నియోజకవర్గ జనసేన ఇంచార్జ్ యడమ రాజేష్ తెలిపారు. ఆదివారం రామచంద్రాపురంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. త్వరలో నియోజకవర్గం, జిహెచ్ఎంసి, మున్సిపాల్టీ, గ్రామస్థాయిలో జనసేన కమిటీలను వేయనున్నట్టు తెలిపారు. నియోజకవర్గ స్థాయిలో పార్టీని బలోపేతం చేయడంతో పాటు పవన్ కళ్యాణ్ ఆశయాలను, సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లి వివరిస్తామని తెలిపారు. ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజల్లోకి తీసుకెళ్లి చైతన్య పరుస్తామన్నారు. ప్రజా సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వాలు పూర్తిగా విఫలం చెందుతున్నాయన్నారు. ప్రధానంగా ప్రజలు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లడంతో పాటు వాటిపై ఉద్యమించి వాటి పరిష్కరానికి కృషి చేస్తామని తెలిపారు. రానున్న రోజుల్లో నియోజకవర్గంలో జనసేన పార్టీని ఒక శక్తివంతంగా తయారు చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు చంద్రకాంత్, శ్రీకాంత్, శ్రీరామ్, మనోహర్, మహేష్, లక్ష్మణ్, వినోద్ తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా డిక్కీ జోనల్ సెక్రెటరీ కూతురి వివాహం



నవతెలంగాణ-జహీరాబాద్

డిక్కీ జోనల్ సెక్రెటరీ ఎల్.జనార్థన్, సుగుణమ్మ దంపతుల కూతురు స్పందన వివాహం ఆదివారం అంగరంగ వైభవంగా జరిగింది. జహీరాబాద్ పట్టణంలోని పస్తాపూర్‌లో గల ఎస్ కన్వెన్షన్ కళ్యాణ మండపంలో జరిగిన ఈ వివాహ వేడుకలో రాజకీయ ప్రముఖులతో పాటు వివిధ పార్టీల నాయకులు, వివిధ సంఘాల నాయకులు పాల్గొన్నారు. ఈ వివాహానికి నాగపూర్‌కు చెందిన బుద్ధ గురువులు బిక్కు రేవంత్ తెర్రో, దిక్కు బుద్ధి దమ్మాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు మాణిక్ రావు, క్రాంతి కిరణ్, టీపీసీసీ నాయకులు వై నరోత్తం, రాష్ట్ర మైనార్టీ కమిషన్ సభ్యులు మహమ్మద్ తన్వీర్, డీసీఎంఎస్ చైర్మెన్ శివకుమార, డిక్కీ సౌజన్య అధ్యక్షులు నర్రా రవికుమార్, సామాజిక కార్యకర్త ఢిల్లీ వసంత్, ఎంపీపీ అధ్యక్షులు గిరిధర్ రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ మహంకాల్ సుభాష్ గుప్తా, వైద్యనాథ్, మైనారిటీ నాయకులు అయ్యూబ్, మూవీస్, షబ్బీర్, బాసిత్, మహమ్మద్ జావీద్ లతోపాటు ఉపాధ్యాయ వివిధ పార్టీల నాయకులు మత గురువులు పాల్గొన్నారు.

నేడు హద్నూర్‌లో సీఎం క్రీడలు ప్రారంభం

నవతెలంగాణ-న్యాల్‌కల్

మండలంలోని హద్నూర్ ప్రభుత్వ పాఠశాల మైదానంలో నేడు(సోమవారం) సీఎం క్రీడల పోటీలు ప్రారంభంకానున్నట్టు ఎంపీడీఓ వెంకట్‌రెడ్డి ఓ ప్రకటనలో తెలిపారు. జహీరాబాద్ ఎమ్మెల్యే మాణిక్‌రావు ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభిస్తారని.. కాబట్టి ఉదయం 11 గంటలలోపు మండలంలోని జెడ్పీటీసీ, ఎంపీపీ, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు హాజరుకావాలన్నారు.

లింగాపూర్‌లో కాలిబూడిదవుతున్న గడ్డి వాములు



నవతెలంగాణ-హత్నూర

మండలంలోని లింగాపూర్ గ్రామంలో గత 20రోజులుగా గడ్డి వాములు తగలబడిపోతున్న ఘటనలు తరచుగా చోటు చేసుకుంటున్నాయి. గ్రామానికి చెందిన పలువురు రైతులు పశుగ్రాసం కోసం గ్రామ సమీపంలో నిల్వ చేసుకున్న గడ్డి వాములకు మంటలు అంటుకొని కాలిబూడిదవుతున్నాయి. ఇది వరకు రాత్రి సమయాల్లోనే గడ్డి వాములు తగలబడిపోగా.. ఆదివారం పట్టపగలు మధ్యాహ్నం 12 గంటలకు రైతు కుమ్మరి అంజయ్యకు చెందిన గడ్డి వాము కాలిబూడిదయింది. ఇప్పటి వరకు 20మంది రైతులకు చెందిన గడ్డి వాములు అగ్నికి ఆహుతయ్యాయి. ఒక్కో రైతువి రెండు వందల నుండి నాలుగు వందల మోపుల వరకు అంటే సుమారు 6 వేల గడ్డి మోపులు బూడిదగా మిగిలాయి. గడ్డి వాములకు మంటలు ఎలా అంటుకుంటున్నాయో అనే విషయం ఇప్పటికీ అంతుచిక్కడం లేదు. ఇదంతా గుర్తు తెలియని వ్యక్తులు చేస్తున్నారని రైతులు ఆరోపిస్తున్నారే తప్పా.. ఆ నిందితులు ఎవరనేది కనిపెట్టలేక పోతున్నారు. ఈ విషయంలో పోలీసులు సైతం రంగప్రవేశం చేసినా ఫలితం లేకుండా పోయింది. గడ్డి వాములు తగలబడి పోతున్నా.. ఘటనలు మాత్రం ఆగడం లేదు. తరచుగా గడ్డి వాములు తగలబడిపోతున్న ఘటనలు అటు రైతులకు ఇటు పోలీసులకు తలనొప్పిగా మారింది.

వివిధ శుభకార్యాల్లో పాల్గొన్న జెడ్పీటీసీ



నవతెలంగాణ-కల్హేర్

మండలంలోని కృష్ణాపూర్ గ్రామానికి చెందిన ఆకుల సాయిలు కుమారుడు దత్తు వివాహానికి, కామారెడ్డి జిల్లా ఎల్లారెడ్డి మండలంలోని ముత్యపు రాఘవుల ఫంక్షన్ హాల్‌లో జరిగిన, నిజాంపేట్ మండల్ బాచుపల్లి గ్రామానికి చెందిన ఎక్స్ వైస్ ఎంపీపీ అంజిరెడ్డి కుమారుడి వివాహానికి, దేవునిపల్లి గ్రామానికి చెందిన జగ్గారెడ్డి సాయిరెడ్డి కుమారుడి పెండ్లి వేడుకతో పాటు.. పలు వివాహ, శుభకార్యాల్లో జెడ్పీటీసీ నరసింహారెడ్డి పాల్గొని నూతన వధూవరులు ఆశీర్వదిం చారు. అనంతరం నూతన వస్త్రాధారణ కార్యక్రమాలలో పాల్గొని చిన్నారులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో పిట్లం జెడ్పీటీసీ శ్రీనివాస్‌రెడ్డి, ఆత్మ చైర్మన్ రామ్‌సింగ్, సర్పంచులు శ్రవణ్ కుమార్, యాకోబు, టిఆర్ఎస్ అధ్యక్షులు పెంట రాములు, ఆకుల రాములు, భూమయ్య డీలర్ సంఘన్న, సంగారెడ్డి, సాయిలు, రవి కిషన్, పెంటయ్య, ఇతరులు పాల్గొన్నారు.

ఆడపడుచుల వివాహాలకు జెడ్పీటీసీ ఆర్థిక సాయం



నవతెలంగాణ-నర్సాపూర్

శివంపేట మండలంలోని చండీ గ్రామానికి చెందిన పేదింటి ఆడపడుచుల వివాహాలకు జెడ్పీటీసీ పబ్బ మహేష్ గుప్తా ఆర్థిక సహాయం అందజేశారు. చండి గ్రామానికి చెందిన రమేష్ కూతురు వివాహానికి రూ.5వేల, అదే గ్రామానికి చెందిన మల్లేశం కూతురు వివాహానికి రూ.5 వేల ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో చండీ గ్రామ కమిటీ అధ్యక్షులు ముత్యంరెడ్డి, త్రినేష్ గౌడ్, సురేష్ తదితరులు ఉన్నారు.



పేదింటి వివాహానికి చేయూత

నవతెలంగాణ-నిజాంపేట

మండల పరిధిలోని కల్వకుంట గ్రామానికి చెందిన నిరుపేద ముష్టి మల్లేశం కూతురు వివాహానికి 'కంఠారెడ్డి తిరుపతిరెడ్డి ట్రస్ట్' ఆధ్వర్యంలో కంఠారెడ్డి చంద్రారెడ్డి చేతుల మీదుగా రూ.25 వేల నగదు, పుస్తెమెట్టెలు అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సొసైటీ చైర్మన్ తమ్మన్నగారి మధుసూదన్ రెడ్డి, ధర్మాజీపేట రాజిరెడ్డి, నాగరాజు, అనుమాల మోహన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మండలానికి పర్మినెంట్ విద్యుత్ ఏఈని నియమించాలి

రైతు సంఘం జిల్లా అధ్యక్షులు సర్దార్

నవతెలంగాణ-రేగోడు

రేగోడు మండలానికి పర్మినెంట్ విద్యుత్ ఏఈ లేకపోవడంతో చిన్న కరెంటు విషయానికి కూడా అల్లాదుర్గం లేక పాపన్నపేట మండలానికి వెళ్లాల్సి వస్తున్నదని రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు సర్దార్ ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కరెంటు విషయంలో చిన్న సమస్యలు కూడా రైతులు అనేక ఇబ్బంది ఎదుర్కొంటున్నారన్నారు. ఇప్పటికైనా ఎమ్మెల్యే క్రాంతి కిరణ్, జిల్లా విద్యుత్ అధికారులు స్పందించి వెంటనే రేగోడు మండలానికి రెగ్యులర్ విద్యుత్ ఏఈని వెంటనే నియమించాలని ఆయన కోరారు.



పేదింటి వివాహాలకు పుస్తెమెట్టెలు అందజేత

నవతెలంగాణ-నర్సాపూర్

శివంపేట మండల పరిధిలోని పిల్లుట్ల గ్రామానికి చెందిన ప్రముఖ సంఘ సేవకులు సేవా రత్న అవార్డు గ్రహీత బండారి గంగాధర్ ఆదివారం ఒకే రోజు నర్సాపూర్ నియోజకవర్గంలోని ఏడు మంది పేదింటి వధువుల వివాహాలకు పుస్తె మెట్టెలు అందజేశారు. పేదింటి పెండ్లిళ్లకు తనవంతు సాయం అందిస్తూ అందరికీ ఆదర్శంగా నిలుస్తున్నారు.



హర్షం వ్యక్తం చేసిన ఖేడ్ కాంగ్రెస్ శ్రేణులు

నవతెలంగాణ-నారాయణఖేడ్

కర్ణాటక అసెంబ్లీ ఎన్నికల ఫలితాల్లో కాంగ్రెస్ పార్టీ జయకేతనం ఎగురవేయడం పట్ల పార్టీ ఖేడ్ నాయకులు, కార్యకర్తలు హర్షం వ్యక్తం చేశారు. ఖేడ్ మున్సిపాల్టీ కేంద్రంలో గల టీపీసీసీ ఉపాధ్యక్షులు డా.పట్లోల సంజీవరెడ్డి టీపీసీసీ స్వగృహం ఎదుట ఇంద్రచౌక్‌లో పార్టీ శ్రేణులు సంబురాలు జరిపారు. మున్సిపల్ ఫ్లోర్ లీడర్ దారం శంకర్ సెట్ ఆధ్వర్యంలో జిల్లా కాంగ్రెస్ నేతల నేతృత్వంలో టాపాకాయలు కాల్చి, ఆనందంతో స్వీట్స్ పంచారు. ఈ కార్యక్రమంలో జ్ఞానేశ్వర్ పాటిల్ రైతు సాధన సమితి అధ్యక్షులు, శంకర్ ముదిరాజ్ సంగం తాలూకా అధ్యక్షులు, ప్రభాకర్ రెడ్డి సర్పంచ్కో, న్సిలర్ సద్దాం, అంజిరెడ్డి, పిఏసిఎస్ వైస్ చైర్మెన్, అర్జున్ మాజీ ఎంపీటీసీ, అలీమ్ మైనారిటీ నేత హరీష్, బి.రాజు యూత్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు, నరేష్. బసయ్య,మల్లారెడ్డి, మల్లేష్ , శ్రీను శివ, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.



బొడ్రాయి పండుగకు గ్రామస్తులు సహకరించాలి

నవతెలంగాణ-అక్కన్నపేట

అక్కన్నపేట మండలం గౌరవెల్లి గ్రామంలో జరగబోయే బొడ్రాయి పండుగకు గ్రామస్తులంతా సహకరించాలని సర్పంచ్ భైరగోని పుష్పలీల, ఎంపీటీసీ మజ్జిగ మొగిలి అన్నారు. ఆదివారం గ్రామస్తులతో ఏర్పాటు చేసిన సమావేశంలో బొడ్రాయి పండుగకు సంబంధించి గురువు మాట్లాడుతూ మే 24న బొడ్రాయి భూమి పూజ, మే 31 దేశ గురువు ద్వారా బొడ్రాయి గ్రామ ప్రవేశం ఉంటుందన్నారు. ఆ తర్వాత నాభి శిలా యంత్ర ప్రతిష్ట, జూన్ 5 న గ్రామంలో బొడ్రాయి కార్యక్రమాలు ప్రారంభమై 8వ తేదీన ముగుస్తాయని తెలియజేశారు. కాబట్టి గ్రామస్తులంతా కలిసికట్టుగా పండగలు జరుపుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో బొడ్రాయి నిర్వాహక కమిటీ, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.



రూ.60 లక్షలతో సీసీరోడ్లు మంజూరు

నవ తెలంగాణ- గజ్వేల్

గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలో 19వ వార్డులో రూ.60 లక్షలతో సీసీరోడ్లు వేయిస్తున్నామని వార్డు కౌన్సిలర్ గుంటుకు శిరీష రాజు అన్నారు. ఆదివారం అత్తిలి బాబురాజు ఇంటి నుండి ఉన్ని సంఘం వరకు రోడ్లు వేయిస్తున్నమని ఆమె చెప్పారు. వార్డును అన్ని రంగాల్లో అభివద్ధి చెందుతుందని ఆమె చెప్పారు. ముఖ్యమంత్రి కేసీఆర్, మంత్రి హరీశ్‌రావు ప్రత్యేక దష్టితో నిధులు మంజూరు అవుతున్నట్లు ఆమె పేర్కొన్నారు. సిసి రోడ్లు వేయడం వల్ల చెత్తాచెదారం దుమ్ములకు నివారించే విధంగా ఉంటుందని ఆమె పేర్కొన్నారు. వార్డులో ప్రతి ఇంటి ముందు సిసి రోడ్లు అవసరం ఉన్న చోట వేస్తున్నామని ఆమె పేర్కొన్నారు. రానున్న రెండు సంవత్సరాల్లో వార్డును మరింత అభివద్ధి చేస్తామని ఆమె చెప్పారు. అభివద్ధికి ప్రజలు సహకరించాలని ఆమె కోరారు. మహిళా సంక్షేమానికి ముఖ్యమంత్రి కేసీఆర్ పెద్దపీట వేస్తున్నారని ప్రతి ఇంటికి తెలంగాణ సంక్షేమ పథకాలు అందుతున్నాయని 19 వ వార్డులో అడిగి తెలుసుకుంటున్నట్లు ఆమె చెప్పారు. 2023 లో జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో కేసీఆర్ ప్రభుత్వం తిరిగి విజయం సాధిస్తుందని ఆమె ఆశాభావం చేశారు. ఈ కార్యక్రమంలో వార్డ్ అధ్యక్షుడు సాయి, నాగేశ్వరరావు, నరసింహారెడ్డి, రాకేష్, ఆశారాం, కిషన్‌గుప్తా, సయ్యద్ పాల్గొన్నారు.

తాటి ముంజలతో వేసవి తాపానికి ఉపశమనం

- ప్రకృతి వరప్రసాదం తాటి ముంజలు..
- పుష్కలంగా పోషకాలు
- ఐస్ యాపిల్స్‌తో కూల్ అవుతున్న పట్టణవాసులు

నవతెలంగాణ-జహీరాబాద్

వేసవిలో మాత్రమే లభించే ప్రకృతి వరప్రసాదం తాటి ముంజలు. ఐస్ యాపిల్స్‌గా పిలుచుకునే ముంజల్లో క్యాలరీలు, విటమిన్లు అధికంగా ఉంటాయి. ఎండకాలం వచ్చిం దంటే తాటి ముంజల కోసం అందరు ఎదురు చూస్తుంటారు. కల్తీకి అవకాశం లేకుండా ఉండే ముంజలను ఇష్టపడని వారు ఉండరు. మండు వేసవిలో ముంజలు తింటే ఉష్ణతాపానికి చెక్ పెట్టవచ్చు. అరు అరటి పళ్లలో ఉండే పొటాషియం ఒక్క తాటిముంజలో ఉంటుంది. బీపిని కూడా అదుపులో ఉంచి కొలస్ట్రాల్‌ను తగ్గిస్తుంది. ఎముకలను బలంగా ఉంచు తుంది. వ్యాధి నిరోధక శక్తిని పెంపొ ందించడంతో పాటు శరీరానికి చలువ చేస్తుంది. ఇన్ని పోషకాలున్న ముంజలకు మార్కెట్లో మంచి డిమాండ్ ఉంది.



వేసవితాపం నుంచి ఉపశమనం ...

ఎండ నుంచి ఉపశమనం పొందేందుకు ప్రతి ఒక్కరు చల్లటి పండ్ల కోసం తాపత్రాయ పడుతుంటారు. అలాంటి వాటిల్లో ముందుంటాయి తాటి ముంజలు. వేసవి రావడంతోనే ముంజల సీజన్ ప్రారంభమైంది. ప్రకృతిలో సహజంగా దొరికే తాటి ముంజలు శరీరానికి ఎంతో మేలు చేస్తాయి. ఎలాంటి రసాయనాలు వాడకుండా ప్రకృతి ప్రసా దంగా భావించే తాటి ముంజలు తినేందుకు జనం ఎంతో ఆసక్తి చూపుతున్నారు. ఓ వైపు భానుడి భగభగలు మరో వైపు ఉక్కపోతతో సతమతమవుతున్న తరుణంలో ఉపశ మనం కోసం తాటి ముంజలు తినేందుకు ఆసక్తి చూపు తాం ు. దాహార్తిని తగ్గించి శరీరానికి చల్లదనాన్ని అందిం చడంతో పాటు ఆరోగ్యానికి మేలు చేసే పోషకాలు ఇందులో బోలెడున్నాయి.

పోషకాలు అనేకం ...

100 గ్రాముల తాటి ముంజలో 43 క్యాలరీల శక్తి ఉంటుందని నిపుణులు చెబుతున్నారు. విటమిన్ ఎ, బీ, సీ సమృద్ధిగా లభిస్తాయి. కొబ్బరి బొం డాం, అరటి పండు కంటే ముంజల్లో పోటాషి యం అధికంగా ఉంటుంది. అంతేకాకుం డా ఐరన్, జింకు, పాస్పరస్, కాల్షియం తదితర పోషకాలు లభిస్తాయి. తాటి ముం జలు తినడం వల్ల డీ హైడ్రేషన్ బారిన పడకుండా ఉంటా రు. తాటి ముంజలు గుండె ఆరో గ్యానికి తోడ్పడటమే కాకుం డా శరీరంలోని విష పదార్థాలను బయటకు పంపిస్తాయి. వీటిలో అధిక శాతం నీరు ఉండటంతో వేసవితాపం నుంచి ఉపశమనం కలిగిస్తాయి.

గ్రామాల నుంచి పట్టణాలకూ...

సాధారణంగా గ్రామాల్లోనే దొరికే ఈ ముంజలు ప్రస్తుతం పట్టణాల్లోనూ విరివిగా దొరుకుతున్నాయి. వేసవి సీజను లో ఎంతోమందికి ఇది బతుకు దెరువును కల్పిస్తున్నది. రోడ్డు పక్కన ఈ ముంజలను అమ్ముతూ చాలామంది ఉపా ధిని పొందుతున్నారు. ఎలాంటి కల్తీ లేకుండా.. స్వచ్ ంగా ప్రకృతి నుంచే లభిస్తుండడంతో వీటికి నానాటికీ గిరా కి పెరుగుతున్నది. కల్తీ రసాయనాల కూల్ డ్రింక్‌లు, శీతల పానియాలు తాగి ఆరోగ్యాన్ని పాడు చేసుకోవడం కంటే.. ఇ లాంటి ప్రకృతి సిద్ధ తాటి ముంజలతో వేసవి తాపం నుం చి ఉపశమనం పొందడం ఉత్తమమని వైద్యులు సూచిస్తున్నారు.



ముంజలు తీయడమూ ఓ కళే ...

తాటి చెట్లకు కాసే ముంజలకు డిమాండ్ పెరగడంతో గీత కార్మికులకు ఆదాయం సమకూరుతోంది. తాటి ముంజల్లోనూ కొబ్బరి బోండాల మాదిరి తియ్యటి నీరు ఉంటుంది. పట్టణ ప్రాంతాల్లో తాటిచెట్లు ఉండకపోవడంతో గ్రామీణ ప్రాంతాల్లో సేకరించిన ముంజలను పట్టణ ప్రాంతాల్లో విక్రయిస్తూ గీత కార్మికులు ఆదాయం పొందుతుంటారు. తాటి ముంజలను కొయ్యడం ఎంతో శ్రమతో కూడుకున్న పని. గీత కార్మికులు చెట్టుపైకి ఎక్కి కత్తులతో గెలలను కోసి జాగ్రత్తగా కిందికి దించుతారు. తాటికాయపైన ఉండే చెక్కును కత్తితో తొలగిస్తే తెల్లగా నిగనిగలాడే ముంజలు ప్రత్యక్షమవుతాయి. వీటిని జాగ్రత్తగా బయటకు తీస్తారు.

ప్రస్తుతం మంచి గిరాకీ ఉంది

వేసవికాలం ప్రారంభం నుండే తాటి ముంజలకు మార్కెట్లో మంచి గిరాకీ ఉంది. రోజుకు 300 నుంచి 500ల వరకు తాటి ముంజలను విక్రయిస్తుంటాను. ప్రస్తుతమైతే ఎండలు పెరిగిపోతుంటే తాటిముంజల గిరాకీ పెరుగుతుంది.

-దత్తు, తాటి ముంజల వ్యాపారి

రాష్ట్రంలోనే మోడల్‌గా తొలి ముదిరాజ్ భవనం

- మంత్రి హరీశ్‌రావు కృషితో భవన నిర్మాణం



నవతెలంగాణ-సిద్దిపేట

రాష్ట్రంలోనే మోడల్‌గా తొలి ముదిరాజ్ భవనం మంత్రి హరీశ్‌రావు కృషితో రూ.5కోట్లతో సిద్దిపేట పట్టణంలో నిర్మాణం అవుతుంది. సిద్దిపేట అంటే కమ్యూనిటి హాల్... కుల సంఘాల భవనాలకు పెట్టింది పేరు. మంత్రి హరీశ్‌రావు కృషితో సిద్దిపేటలో 60 కుల సంఘాల భవనా ు నిర్మాణం అయ్యాయి. కుల సంఘాల ఆత్మగౌరవం పెంచేలా, వారు శుభ కార్యాలు, వివిధ కార్యక్రమాలు జరుపుకునెలా భవనాలు నిర్మించారు. ఆ దిశగా సిద్దిపేట ముదిరాజ్ లు మురిసెల.. ముదిరాజ్ ల ఆత్మగౌరవం పెంచేల.. పెద్దమ్మ బోనం ఉట్టిపడేలా మంత్రి హరీష్‌రావు కృషితో రాష్ట్రంలోనే మోడల్‌గా 5కోట్లతో భవనం నిర్మాణం అవుతుంది. సిద్దిపేట పరిధిలోని టి హెచ్ ఆర్ నగర్ లో ఎకరం స్థలంలో మోడల్‌గా నిర్మాణం కానుంది. భవనం అంత కూడా ఎయిర్ కండిషన్ ఏసీ ఫంక్షన్ హాల్‌గా రూపుదిద్దుకోనుంది. దాదాపు 1000 మంది కూర్చు నెల వివాహాది శుభకార్యాలు, వివిధ కార్యక్రమాలు చెసుకొనెల వేదిక కానుంది.ఒక కన్వెన్షన్ హాల్ ను తలిపించేల అద్భుతమైన భవనం ఏర్పాటు కానుంది. అధునాతన సౌకర్యాలు కల్పిస్తూ, ఇప్పటికే పనులు తుది దశకు చేరుకున్నాయి. త్వరలోనే మంత్రి హరీశ్‌రావు చేతుల మీదగా ప్రారంభం కానుంది.

పది కాలాల పాటు నిబడాలన్నదే నా తపన : మంత్రి

కుల సంఘాల భవనాలు నిర్మాణం చేశాం. పది కాలాల పాటు నిబడాలన్నదే నా తపన. ముదిరాజ్‌ల భవనం రాష్ట్రంలోనే మోడల్‌గా నిర్మిస్తున్నాం. రూ.5 కోట్లతో సిద్దిపేట జిల్లా ముదిరాజ్ భవనం ఆత్మగౌరవ ప్రతీకగా నిలవనుంది.

నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే



నవతెలంగాణ-నిజాంపేట

మండల కేంద్రంలోని వంజరి సంఘంలో ఆదివారం బీఆర్ఎస్ మండల యూత్ అధ్యక్షులు మావురం రాజు అన్న సతీష్ వివాహ విందు కార్యక్రమానికి మెదక్ ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డి హాజరయ్యారు. అలాగే రామాయంపేట కళ్యాణ శుభవేదిక ఫంక్షన్ హాల్‌లో నిజాంపేట గ్రామానికి చెందిన బీఆర్ఎస్ సీనియర్ నాయకులు బజార్ నరేష్ గౌడ్, సుమలత దంపతుల కుమార్తె హరిణి, సాయిల వివాహానికి ఎమ్మెల్యే హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో మండల ఎంపీపీ దేశెట్టి సిద్ధ రాములు,అమర సేనా రెడ్డి, కొమ్మాట బాబు,రంజిత్ గౌడ్,పడాల సతీష్, భాస్కర్ రావు, మహేష్, లక్ష్మీ నరసింహులు, కిష్టారెడ్డి, సుధాకర్, యాదగిరి,విష్ణువర్ధన్ రెడ్డి, శేఖర్, ఎల్లం యాదవ్, తిరుమలగౌడ్, రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

సంస్కృత విశ్వవిద్యాలయం ఏర్పాటుపై హర్షం



నవతెలంగాణ-కొల్చారం

ప్రసిద్ధ కవి మల్లినాథ సూరి జన్మస్థలమైన మండల కేంద్రం కొల్చారం గ్రామంలో సంస్కృత విశ్వవిద్యాలయం ఏర్పాటు చేస్తామని ప్రభుత్వం ప్రకటించడం హర్షదగ్గ విషయమని కోలాచల మల్లినాథ సూరి సాహితి పీఠం కార్యవర్గ సభ్యులు ఆదివారం హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మండల కేంద్రం కొల్చారంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మల్లినాథ సూరి సాహితీ పీఠం అధ్యక్షులు జగదీష్ చంద్ర మాట్లాడారు. రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలను రాష్ట్ర ప్రభుత్వం అత్యంత వైభవంగా నిర్వహిస్తామని, సమాజ ఆకాంక్షలకు అనుగుణంగా ప్రగతి గీతిక నలు దిశల మారుమోగేలా కార్యక్రమాలను చేపడు తామని సీఎం కేసీఆర్ గతంలోనే ప్రకటించడం జరిగిందని గుర్తుచేశారు. ఇందుకు సంబంధించిన కార్యాచరణను ప్రారంభించాలని విద్యాశాఖ మంత్రి సబితా రెడ్డిని సీఎం కేసీఆర్ ఆదేశించినట్లు తెలిపారు.

కాంగ్రెస్‌తోనే అభివృద్ధి సాధ్యం

- త్వరలో తెలగాణలోనూ హస్తానికే జై కొడతారు
- కాంగ్రెస్ పార్టీ మండల సీనియర్ నాయకులు తారా విష్ణువర్ధన్ రెడ్డి



నవతెలంగాణ-చిలిపిచెడు

కాంగ్రెస్ ప్రభుత్వంతోనే అభివృద్ధి సాధ్యమని కాంగ్రెస్ పార్టీ చిలిపిచెడ్ మండల సీనియర్ నాయకులు తారా విష్ణువర్ధన్ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఆదివారం ఆయన మాట్లాడుతూ.. తెలంగాణలో రైతుకు పూర్తిగా రుణమాఫీ కాలేదని.. ప్రతి ఒక్కరికి ప్రభుత్వం రుణమాఫీ చేయాలని డిమాండ్ చేశారు. త్వరలోనే తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడుతుందని.. వచ్చే ఎన్నికలలో కేసీఆర్ గద్దె దిగడం ఖాయమన్నారు. చిలిపిచేడ్ మండలంలో డబుల్ బెడ్ రూమ్ ఇల్లు ఎంతమందికి ఇచ్చారని ప్రశ్నించారు. మండలంలో ఒక్క డబుల్ బెడ్ రూమ్ ఇల్లు నిర్మించలేదని.. నిరుపేదలకు పంచలేదని ఇంకెప్పుడు ఇస్తారని మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వం తోనే అభివృద్ధి జరుగుతుందన్నారు. ప్రతి ఒక్కరు కాంగ్రెస్ పార్టీని ఆదరించి సహకరించాలని మండల ఓటర్లకు సూచించారు. కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణలో వస్తే బడుగు బలహీన వర్గాలకు న్యాయం జరుగుతుందన్నారు.

కుటుంబ కలహాలతో వివాహిత ఆత్మహత్య



(ఫైల్)

నవతెలంగాణ-వెల్దుర్తి

కుటుంబ కలహాలతో మనస్తాపం చెందిన ఓ వివాహిత ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నది. ఈ ఘటన మాసాయిపేట మండలం రామంతపూర్‌లో ఆదివారం జరిగింది. మృతురాలి కుటుంబ సభ్యులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన దానబోయిన శ్రీనివాస్, సుజాత(30) దంపతుల మధ్య గత కొంత కాలంగా కుటుంబ కలహాలతో గొడవలు జరుగుతు న్నాయి. ఈ క్రమంలో తీవ్ర మనస్తాపం చెందిన సుజాత.. శనివారం అర్ధరాత్రి అందరూ నిద్రిస్తుండగా ఇంట్లోనే ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నది. ఈ మేరకు మృతురాలి తల్లి చేగుంట పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా.. ఎస్సై ప్రకాశ్ గౌడ్ ఘటనా స్థలాన్ని చేరుకుని శవపంచనామా నిర్వహిం చారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం తూప్రాన్ ప్రభుత్వాసుపత్రికి తరలించారు. కాగా మృతురాలికి 11 ఏండ్ల సాత్విక్, 9 ఏండ్లు ఉన్న వరుణ్ పిల్లలు ఉన్నారు.

క్రీడల అభివృద్ధికి సంపూర్ణ సహకారం

- జీఎంఆర్ క్రికెట్ కప్ ముగింపు సభలో ఎమ్మెల్యే జీఎంఆర్



నవతెలంగాణ-జిన్నారం

పటాన్చెరు నియోజకవర్గంలో క్రీడల అభివృద్ధికి సంపూర్ణ సహకారం అందించడంతో పాటు, గ్రామీణ క్రీడాకారుల అభ్యున్నతికి కృషి చేస్తున్నామని పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. మండల కేంద్రమైన జిన్నారంలో ఏర్పాటు చేసిన జిఎంఆర్ ప్రీమియర్ లీగ్ క్రికెట్ టోర్నమెంట్ ముగింపు కార్యక్రమానికి ఆదివారం ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా హాజరై విజేతలకు ట్రోఫీలు, సొంత నిధులతో నగదు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మనిషికి జీవితంలో విద్య ఎంత ముఖ్యమో క్రీడలూ అంతే ముఖ్యమన్నారు. సరైన సహకారం, శిక్షణ అందిస్తే గ్రామీణ క్రీడాకారులు జాతీయస్థాయిలో ఆణిముత్యాలుగా రాణిస్తారని అన్నారు. నియోజకవర్గంలో క్రీడల అభివృద్ధి కోసం ఇప్పటికే ప్రతి గ్రామంలో క్రీడా ప్రాంగణాలు ఏర్పాటు చేయడంతో పాటు, ఐదు ఎకరాల విస్తీర్ణంతో మూడు మినీ స్టేడియాలు నిర్మిస్తున్నామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాల్లోని క్రీడాకారుల అభివృద్ధి కోసం రాష్ట్రవ్యాప్తంగా సీఎం కప్ క్రీడా పోటీలు నిర్వహిస్తుందన్నారు. ప్రతి గ్రామం నుండి ప్రతిభ కలిగిన క్రీడాకారులందరూ పోటీల్లో పాల్గొనాలని విజ్ఞప్తి చేశారు. జిఎంఆర్ ప్రీమియర్ లీగ్ లో ప్రథమ విజేతకు రూ.55,555, ద్వితీయ విజేతకు రూ.33,333 నగదు బహుమతులను అందజేస్తూ వారిని అభినందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ ప్రభాకర్, బీఆర్ఎస్ రాష్ట్ర నేత వెంకటేష్ గౌడ్, జిన్నారం సర్పంచ్ లావణ్య శ్రీనివాస్ రెడ్డి, మండల పరిధిలోనికి వివిధ గ్రామాల, సర్పంచులు, ఎంపీటీసీలు, ప్రజాప్రతినిధులు, పార్టీ మండల అధ్యక్షులు రాజేష్,నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

దళితులకు మంత్రి తలసాని క్షమాపణ చెప్పాలి

- మాల మహానాడు జిల్లా అధ్యక్షులు



నవతెలంగాణ-నిజాంపేట

దళితులను కించపరిచే తెలంగాణ రాష్ట్ర మంత్రి శ్రీనివాస్ గౌడ్ వ్యాఖ్యలు చేశారని.. ఆయన వెంటనే దళిత జాతికి క్షమాపణ చెప్పాలని మెదక్ జిల్లా మాల మహానాడు అధ్యక్షుడు కల్లూరు సంజీవ డిమాండ్ చేశారు.. మహబూబ్‌నగర్ జిల్లాలో ఈనెల 6న జరిగిన ఒక కార్యక్రమంలో స్టేజ్ పైన మంత్రి మాట్లాడుతూ.. 'దళితులు థర్డ్ క్లాస్ వాళ్లు అని.. వాళ్లకి ఏమి తెలుసు' అని మాట్లాడారని.. ఇది దళితులను కించపరిచే విధంగా ఉన్నదని ఆవేదన వ్యక్తం చేశారు. ఒక మంత్రి అయి ఉండి దళితులను కించపరిచే విధంగా మాట్లాడడం ఎంతవరకు సమంజసమన్నారు. ఒక బీసీ సామాజిక వర్గానికి చెందిన మంత్రి దళితుల పట్ల అనుచిత వ్యాఖ్యలు చేయడం దళితుల మనోభావాలను దెబ్బతీయడమే అన్నారు. వెనుకబడిన సామాజిక వర్గం నుంచి వచ్చిన ఆయన అంత పెద్ద సభలో బహిరంగంగా మాట్లాడడం ఆయన హోదాకి తగదన్నా రు. ఇకనుండి ఆయనే కాదు ఏ రాజకీయ నాయకులు గానీ.. ఎవరైనా దళితులను అవమానపరిచే విధంగా మాట్లాడితే వారికి తగిన రీతిలో బుద్ధి చెప్తామన్నారు. భవిష్య త్తులో ఇలాంటి పదజాలాలు ఎవ్వరు వాడిన వారి ఇండ్లను ముట్టడిస్తామని హెచ్చరించారు. ఇటువంటి వారిపై దళిత సమాజం ఏకతాటిపైకి వచ్చి దళితుల ఐక్యత చాటాలని పిలుపునిచ్చారు. మంత్రి శ్రీనివాస్ గౌడ్ దళిత జాతికి క్షమా పణ చెప్పాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వాలు కూడా దళితు లను కించపరిచే వారిపై అట్రాసిటీ కేసులు నమోదు చేయాలన్నారు.

పుస్తెమెట్టలు అందజేసిన జెడ్పీటీసీ





నవతెలంగాణ-నిజాంపేట

మండల పరిధిలోని కే వెంకటాపూర్ గ్రామానికి చెందిన మంగలి కృష్ణ, పద్మ దంపతుల కూతురు వివాహానికి పంజా విజయకుమార్ ఐదువేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించారు. ఈ కార్యక్రమం లో నాయకులు దయాకర్, ప్యాక్ వైస్ చైర్మెన్ కాస రాజు, భాస్కర్ గౌడ్, ఎల్లగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

పెండ్లికి ఆర్థిక సాయం అందజేత..

మండలంలోని నస్కల్ గ్రామానికి చెందిన పిట్ల పద్మ కూతురు వివాహానికి నిజాంపేట్ మండల జెడ్పీటీసీ పంజా విజయ్ కుమార్ హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. అంతేకాకుండా రూ.5000 ఆర్థిక సాయయం అందజేశారు. ఈ కార్యక్రమంలో చల్మెడ సర్పంచ్ నరసింహ రెడ్డి, ఉప సర్పంచ్ నస్కల్ ముదిరాజ్ సంఘం ప్రెసిడెంట్ మెట్టు సిద్ధిరాములు, గుమ్ముల మైసయ్య, మెట్టు లింగం, తీగల ఎర్రాగౌడ్, శ్రీ దుర్గాభవాని యూత్ సభ్యులు, బీఆర్ఎస్ నాయకులు నూతన వధూవరులను ఆశీర్వదించారు.

నూతన వధువరులను ఆశీర్వదించిన ఎంపీపీ



నవతెలంగాణ-చేగుంట

చేగుంట మక్కరాజుపేట రోడ్‌లో ఉన్న బాలాజీ ఫంక్షన్ హాల్‌లో పోతారం శేఖర్, ఉమా దంపతుల కూతురు సౌమ్య వివాహం ఆదివారం జరిగింది. ఈ వివాహ వేడుకలో చేగుంట మండల ఎంపీపీ మాసుల శ్రీనివాస్ పాల్గొని నూతన వధువరులను ఆశీర్వదించారు. అలాగే చేగుంట 1996 10వ తరగతి బ్యాచ్ మిత్రులు కుటుంబ సమేతంగా హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి, చిన్ననాటి స్నేహ మిత్రుడు శేఖర్‌కు నాంది పలికినారు. వైస్ ఎంపీపీ రాంచంద్రం, బాల్ చంద్రం, పాండు, స్నేహితులు రామస్వామి, సంతోష్, దుర్గని మురళి, రవి, సంతోష్, నాగరాజు, పో షాద్రి, దాసు, ఆఫీ జ్, స్థానిక సర్పంచ్ మంచి కట్ల శ్రీనివాస్, మండల అధ్యక్షులు వెంగళరావు, నాయకులు నారాయణరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

కాల్వలలో పూడుక తొలగింపు



నవ తెలంగాణ - సిద్దిపేట

మున్సిపల్ చైర్ పర్సన్ ఆదేశాలతో రాబోవు వర్ష కాలం విపత్తుల దృష్ట్యా వరద కాలువలు మట్టిని తొలగించడం జరిగిందని మున్సిపల్ కమిషనర్ సంపత్ కుమార్ తెలిపారు. పట్టణ ముంపు ప్రాంతాలు, పుర వీధులలో ఎక్కడా ఇబ్బంది కలగకుండా వర్షపు నీరు నిల్వ కుండా నేరుగు ఎర్ర చెరువు, నర్సాపురం చెరువులో వెళ్లి పడే విధంగా వరద నీటి కాలువలలో పూడుక తొలగింపు పనులను ఆదివారం కమిషనర్ పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఈ. ఈ. శ్రీ వీర ప్రతాప్, స్థానిక వార్డు కౌన్సిలర్ బందారం శ్రీ లతరాజు , శానిటరీ ఇన్స్పెక్టర్ సతీష్, పారిశుధ్య సిబ్బంది పాల్గొన్నారు.

మృతురాలి కుటుంబానికి బియ్యం అందజేత



నవతెలంగాణ హుస్నాబాద్ రూరల్

హుస్నాబాద్ మండలంలోని కూచన పల్లి గ్రామానికి చెందిన ఆత్రం పోషవ్వ అనారోగ్యంతో గత కొద్దిరోజుల క్రితం మరణించగా ఆదివారం నేస్తం సోషల్ సర్వీస్ సొసైటీ సభ్యులు 50 కిలోల బియ్యం అందజేశారు. ఆపదలో ఉన్న కుటుంబాలకు నేనున్నాను అంటూ నేస్తం సోషల్ సర్వీస్ సొసైటీ బరోసా కల్పిస్తుందని సొసైటీ సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో నేస్తం సోషల్ సర్వీస్ సొసైటీ కార్యదర్శి బండి వంశీ, సభ్యులు పాల్గొన్నారు.

మహంకాళి అమ్మవారి మహొత్సవం పత్రిక అందజేత



నవతెలంగాణ-మర్కుక్

మండల కేంద్రమైన మర్కుక్‌లో శ్రీ మహంకాళి అమ్మవారి పునః ప్రతిష్ఠ మహొత్సవ కార్యక్రమాలు ఈ నెల 22 నుండి 24 వరకు నిర్వహించనున్నారు. ఆదివారం విగ్రహ ప్రతిష్ఠా మహొత్సవ ఆహ్వాన పత్రికను మర్కుక్ ఎస్ఐ హరీశ్‌కు నిర్వాహకులు మొర్సు ప్రశాంత్ రెడ్డి, మొర్సు చంద్రశేఖర్ రెడ్డి లు అందజేసి ఆహ్వానించారు.

మృతుల కుటుంబాలకు ఆర్థిక సాయం



నవతెలంగాణ-మర్కుక్

మండలంలోని పాములపర్తి గ్రామానికి చెందిన రుద్రారం సత్తమ్మ, మొద్దు మణికంఠ అనారోగ్యంతో శనివారం రాత్రి మృతి చెందారు. ఆదివారం మర్కుక్ ఎంపీపీ తాండ పాండుగౌడ్ బాధిత కుటుంబాలను పరామర్శించి ఆర్థిక సాయం అందజేశారు. జుట్టు సుధాకర్, శ్రీగిరిపల్లి కృష్ణ, గిద్దల బిక్షపతి, సర్దాని స్వామి, వార్డు సభ్యులు రాజు, కుమ్మరి పోచయ్య, బాలనర్సయ్య తదితరులున్నారు.

లకుడారం సర్పంచ్‌కు నంది అవార్డు



నవ తెలంగాణ కొండపాక

మదర్స్ డేను పురస్కరించుకొని రవీంద్రభారతిలో మండల పరిధిలోని లకుడారం సర్పంచ్ కందూరి కనకవ్వ ఐలయ్యకు నంది అవార్డు ను రాజ్యసభ సభ్యులు ఆర్ కృష్ణయ్య గారిచేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ అవార్డు అందుకోవడం సంతోషంగా ఉందన్నారు. ఈ అవార్డుతో బాధ్యత మరింత పెరుగుతుందని తెలిపారు, అవార్డు అందజేసిన వల్లూరి ఫౌండేషన్‌కు కృతజ్ఞతలు తెలిపారు

నిరుపేదలకు సీఎంఆర్ఎఫ్ వరం



నవతెలంగాణ-తొగుట

నిరుపేదలకు సీఎం రిలీఫ్ ఫండ్ వరం అని టీఆర్ఎస్ గ్రామ కమిటీ అధ్యక్షులు తగారం అశోక్ తెలిపారు. ఆదివారం లింగాపూర్ గ్రామానికి చెంది న కడవేరు బాలరాజు రూ. 28,000 సీఎం రిలీఫ్ అండ్ చెక్కును అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరుపేదలకు సీఎం రిలీఫ్ పండు వరం లాంటిది అన్నారు. తెలంగాణ ప్రభు త్వం ఆస్పత్రిలో చికిత్స పొందిన వారికి సీఎం రిలీ ఫ్ ఫండ్ తో ఆర్థిక సహకారం అందుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ బి. సంతోష్,వి.కిషన్,టి.గణేష్,జె.నరేష్ తదితరులు పాల్గొన్నారు.

ప్రత్యేక పూజలు చేసిన మున్సిపల్ చైర్మన్



నవతెలంగాణ హుస్నాబాద్ రూరల్

హనుమాన్ జయంతి వేడుకలను పురస్కరించుకొని ఆదివారం మున్సిపల్ చైర్మన్ ఆకుల రజిత వెంకన్న హుస్నాబాద్ పట్టణంలోని శివాజీ నగర్ లో ని శ్రీశ్రీశ్రీ దాస ఆంజనేయ స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు, అభిషేకాలు చేశారు. అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ ఐలేని అనిత శ్రీనివాస్ రెడ్డి , ఆలయ కమిటీ చైర్మన్ ఐలేని శంకర్ రెడ్డి , ఐలేని శ్రీనివాస్ రెడ్డి, మారియాల రాజిరెడ్డి, ఐలేని మాధవరెడ్డి, కొమరవెల్లి రవీందర్, కొడం ప్రభాకర్, పవన్ మూర్తి శర్మ తదితరులు పాల్గొన్నారు.

డ్రయ్యర్ మిషన్ ప్రారంభం

నవ తెలంగాణ- గజ్వేల్

గజ్వేల్ మండలం బూరుగుపల్లి గ్రామ రైతులకు డ్రయ్యర్ మిషన్ ద్వారా ఎండబెట్టుకోవడానికి డ్రయ్యర్ మిషన్లను తెలంగాణ ఫారెస్ట్ చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి ప్రారంభించారు. రూ. 30 లక్షలతో బూరుగుపల్లి గ్రామ రైతులు వరి కోసిన వెంటనే డ్రయ్యర్ మిషన్ల ద్వారా ఎండబెట్టుకునే వీలు కల్పించే యంత్రాలను సమకూర్చిన బూరుగుపల్లి గ్రామ సర్పంచ్ వంటేరు విజయవర్ధన్ రెడ్డికి అభినందనలు తెలిపారు. గ్రామ రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు. వర్షాకాలంలో సైతం ఇబ్బంది లేకుండా ఈ యంత్రాల ద్వారా వరి కోసిన వెంటనే డ్రయ్యర్ మిషన్ల ద్వారా ఆరబెట్టుకొని వెంటనే వరి ధాన్యాన్ని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు సెంటర్లలో అమ్ముకోవచ్చున్నారు. రైతులు తమ వరి ధాన్యాన్ని రోడ్లపై ఎండబెట్టుకోవడం ద్వారా వర్షాలు పడినప్పుడు వరి ధాన్యం తడిసిపోవడంతో రైతులకు తీవ్రమైన ఇబ్బందులు జరుగుతున్న సందర్భంగా మానవతా దృక్పథంతో ఆలోచించి రైతులు తమ ధాన్యాన్ని ఆరబెట్టేందుకు డ్రాయర్ యంత్రాలను బూరుగుపల్లి గ్రామ రైతులకు అందుబాటులోకి తేవడం



జరిగిందన్నారు. భవిష్యత్తులో ఇలాంటి డ్రాయర్ యంత్రాలను దళిత బంధు పథకంలో భాగంగా ప్రతి గ్రామంలో రైతులకు అందుబాటులకు తెచ్చి యువతకు ఉపాధి అవకాశాలను కల్పిస్తామన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ వంటేరు విజయవర్ధన్ రెడ్డి, కోఆప్షన్ అబ్దుల్, ఉప సర్పంచ్ చంద్ర గౌడ్, వెంకట్రాంరెడ్డి, పాపిరెడ్డి, కృష్ణారెడ్డి, కిష్టరెడ్డి,సత్తయ్య, బిఆర్ఎస్ గ్రామ కమిటీ అధ్యక్షుడు రాజు తదితరులున్నారు.

ఆరోగ్యానికి నీరా అమృతం

గౌడ సంఘం అధ్యక్షుడు పల్లె బాలకిషన్ గౌడ్

నవ తెలంగాణ - సిద్దిపేట

ప్రకృతి ప్రసాదించిన అమృతం నీరా అని, ఔషధ గుణాలు మెండుగా ఉండడంతో ఆరోగ్యానికి నీరా అమృతమని గౌడ సంఘం సిద్దిపేట జిల్లా అధ్యక్షుడు, సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అసోసియేషన్ అధ్యక్షుడు పల్లె బాలకిషన్ గౌడ్ అన్నారు. హైదరాబాద్ ట్యాంక్ బండ్ పక్కన గల నెక్లెస్ రోడ్డులో ఏర్పాటు చేసిన నీరా కేఫ్‌ను ఆదివారం సందర్శించి ఆయన మాట్లాడారు. కుల వృత్తులను ప్రోత్సహించే విధంగా ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. క్యాన్సర్, జాండిస్, స్టోన్స్ వంటి రోగాలు నయం అవుతుండడంతో నీరాకు డిమాండ్ పెరిగిందన్నారు. నీరా కేఫ్ తో గౌడన్నల బతుకులు మారానున్నాయన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి కేసీఆర్, మంత్రులు హరీష్ రావు, శ్రీనివాస్ గౌడ్ లకు కృతజ్ఞతలు తెలిపారు. కొందరు సోషల్ మీడియాలో నీరాపై తప్పుడు ప్రచారం చేస్తున్నారు అని, తప్పుడు ప్రచారం చేస్తే సహించేది లేదని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం రాష్ట్ర నాయకులు కదిరే ఆంజనేయులు గౌడ్, జిల్లా నేతలు మెర్గు యాదగిరి గౌడ్, ముంద్రాతి రాజుగౌడ్ తదితరులు పాల్గొన్నారు.



కార్యకర్తకు ప్రమాద బీమా చెక్కు అందజేత



నవ తెలంగాణ- గజ్వేల్

గజ్వేల్ మండలంలోని దాచారం గ్రామానికి చెందిన ఎల్లేశ్వరం శ్రీనివాస్ గత కొన్ని రోజుల క్రితం ప్రమాదవశాత్తు నీటిలో మునిగి మృతి చెందడం జరిగింది. మృతునికి టిఆర్ఎస్ పార్టీ ప్రమాద సభ్యత్వం ఉన్నందున టీఆర్ఎస్ పార్టీ ప్రమాద బీమా నుండి 2 లక్షల రూపాయల చెక్కును మృతిని భార్య ఎల్లేశ్వరం పద్మకు తెలంగాణ రాష్ట్ర ఫారెస్ట్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ వంటేరు ప్రతాప్ రెడ్డి అందజేశారు. ఒంటేరు ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ భారతదేశంలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రమాదంలో చనిపోయిన కార్యకర్తల కుటుంబాలకు ఆర్థికంగా ఆదుకోవడానికి రెండు లక్షల ప్రమాద బీమా సౌకర్యాన్ని కల్పించారన్నారు. కార్యకర్తల అండగా బిఆర్ఎస్ పార్టీ ఉందన్నారు.ఈ కార్యక్రమంలో గజ్వేల్ మార్కెట్ కమిటీ చైర్మన్ మదాసు శ్రీనివాస్, గజ్వేల్ ఆత్మ కమిటీ చైర్మన్ ఉడెం కృష్ణారెడ్డి, బి ఆర్ ఎస్ పార్టీ మండల పార్టీ అధ్యక్షుడు బెండ మధు,సర్పంచ్ భాగ్య నర్సింలు,సీనియర్ నాయకులు సందీప్ రెడ్డి,ఉప సర్పంచ్ ప్రతాప్ రెడ్డి, గ్రామ అధ్యక్షుడు పర్వతాలు,చేతి రెడ్డి రాంరెడ్డి,వెంకట్ కృష్ణ రెడ్డి,గోపాల్ రెడ్డి ,బాల్ నర్సు ,వెంకట్,జైపాల్ రెడ్డి , తదితులున్నారు.

పట్టుదలతో చదివి చికాగోలో మాస్టర్ పట్టా



నవతెలంగాణ-తొగుట

మారుమూల గ్రామం ప్రభుత్వ పాఠశాలలో చదు వును ప్రారంభించి చికాగోలో మాస్టర్ పట్టా అందు కోవడం చాలా సంతోష కరమని ఎల్.బంజేరుపల్లి మాజీ సర్పంచ్ న్యాయవాది మంతూరి శ్రీ లత సత్యనారాయణ ముదిరాజ్ హర్షం వ్యక్తం చేశారు. ఆదివారం విలేకరులతో మాట్లాడుతూ అమెరికా ఇలియన్స్ చీకోగా గవర్నమెంట్ స్టేట్ యూనివర్సి టీలో ఆరోగ్య సమాచారం నందు మా కుమారుడు మంతురి నేతాజీ మాస్టర్ పట్టా పొందినట్లు తెలి పారు.మారుమూల గ్రామమైన ఎల్.బంజరుపల్లి గ్రామంలోని ప్రాథమిక విద్యను అభ్యసించి సిద్దిపే ట,హైదరాబాద్, బెంగళూరు, చికోగా వరకు సుదీర్ఘ ప్రయాణంగా అవిశ్రతంగా, పట్టుదలతో చదివి మాస్టర్ పట్ట ను పొందడం చాలా సంతోషంగా ఉందని అభిప్రాయం వ్యక్తం చేశారు. మారుమూల గ్రామమైన ఎల్.బంజేరుపల్లి లో విద్యను మొదలు పెట్టి అమెరికాలో మాస్టర్ పట్టా పొందడం మంతూ రు నేతాజీ చదువుపై తనకున్న పట్టుదల, కృషి గ్రామీణ యువతకు స్ఫూర్తిదాయకమని గ్రామస్తు లు హర్షం వ్యక్తం చేశారు.

నేడే కోహెడ గ్రామపంచాయతీ షెటర్ల వేలం

నవతెలంగాణ-కోహెడ

మండల కేంద్రంలోని అంగడి బజార్ సమీపంలో నూతన భవనాలను అద్దెకు ఇచ్చేందుకు నేడు వేలం నిర్వహించనున్నట్లు ఆదివారం సర్పంచ్ పెర్యాల నవ్య దేవేందర్‌రావు తెలిపారు. ఈ సందర్భంగా ఆమె విలేకరులతో మాట్లాడుతూ 12 నూతన షెటర్లను కిరాయికి ఇచ్చేందుకు వేలం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. బహిరంగ వేలంలో పాల్గొనేవారు గ్రామ పంచాయితిలో ఎలాంటి బకాయిలు ఉండరాదని సూచించారు. అలాగే రూ. 15 వేల నగదు లేదా డీడీని తీసి గ్రామపంచాయితిలో సమర్పించాలన్నారు. వేలంలో దక్కించుకున్న వారు నాలుగవ వంతు రూపాయలను వెంటనే చెల్లించాలన్నారు. దీనికి గాను రెండు సంవత్సరాల కాలపరిమితి ఉంటుందని తెలిపారు. ఆసక్తి గలవారు ఇట్టి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.



నిరుపేద వధువు వివాహానికి పెద్దన్నగా ఎమ్మెల్యే

నవ తెలంగాణ రాయపోల్

తల్లిదండ్రులు లేని నిరుపేద యువతి వివాహానికి పెద్దన్నగా తోడుగా నిలిచి ఆర్థిక సహాయం అందించారు దుబ్బాక ఎమ్మెల్యే మాధవనేని రఘునందన్ రావు. రాయపోల్ మండలం వడ్డేపల్లి గ్రామానికి చెందిన నందిని వివాహానికి 25 వేల ఆర్థిక సహాయం అందజేసి మానవత్వం చాటుకున్నారు ఎమ్మెల్యే. ఆదివారం నందిని వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాయ పోల్ మండలం వడ్డేపల్లి గ్రామానికి చెందిన యువతి నందిని తల్లిదండ్రులు ఇద్దరిని కోల్పోయి నా అనేవారు లేకపోవడం చాలా బాధాకరం. ఇట్టి విషయం తెలియగానే నందిని వివాహానికి సహకారం అందించాలని ఉద్దేశంతో ఆర్థిక సహాయం చేయడం జరిగిందన్నారు. తల్లిదండ్రులు లేరని అధైర్య పడవద్దని అండగా ఉంటామని నందినికి భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో



బిజెపి సీనియర్ నాయకులు రాజగౌడ్, రామగౌడ్, నరేష్, బాలరాజ్, మహేష్ గౌడ్, ఎల్లం, చింటు తదితరులు పాల్గొన్నారు.

నిరుపేద యువత వివాహానికి బీఆర్ఎస్ నాయకుల ఔదార్యం

నవ తెలంగాణ రాయపోల్

నిరుపేద కుటుంబానికి చెందిన తల్లిదండ్రులు లేని యువతి వివాహానికి సహకారం అందించి ఔదార్యాన్ని చాటుకున్నారు బీఆర్ఎస్ నాయకులు. ఆదివారం రాయపోల్ మండలం వడ్డేపల్లి గ్రామానికి చెందిన తల్లితండ్రులు లేని చెన్నగారి నందిని గౌడ్ వివాహానికి వారు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ రాజేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ వడ్డేపల్లి గ్రామానికి చెందిన తల్లిదండ్రులు లేని నిరుపేద యువతీ నందిని వివాహానికి ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి ఆదేశాల మేరకు బిఆర్ఎస్ నాయకులు బచ్చు శివ, ఇప్ప దయాకర్ పుస్తెమట్టెలు ఇవ్వడం జరిగిందనీ, మామిడి మోహన్ రెడ్డి రూ 5 వేల ఆర్థిక సహాయం చేయడం జరిగిందన్నారు. నందిని వివాహానికి కొంతమంది



దాతలు సహకరించడంతో వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తూ మానవత్వం బ్రతుకుందని నిరూపించారని పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు గుమ్మడి లింగం, గుమ్మడి వెంకటేష్, రాజాగారి శ్రీనివాస్ గౌడ్, మంగలి మధు, గంగిరెడ్డి స్వామి తదితరులు నందిని వివాహానికి హాజరై నవ దంపతులను ఆశీర్వదించారు.

వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే సతీష్‌కుమార్





నవతెలంగాణ-కోహెడ

మండల కేంద్రంలోని శ్రీ లక్ష్మి గార్డెన్‌లో ఆదివారం జాలిగం సత్తవ్వ స్వామిల కూతురు సునిత శ్రావణ్‌ల వివాహానికి, సింగరాయ ఫంక్షన్‌హాల్‌లో సునిత మల్లారెడ్డిల కుమారుడు సాయికృష్ణరెడ్డిల వివాహానికి హుస్నాబాద్ నియోజకవర్గ ఎమ్మెల్యే వొడితెల సతీష్‌కుమార్ హాజరై వధూవరులను ఆశీర్వదించారు. సుఖసంతోషాలతో మెదలాలని ఆయన కోరుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమాలలో బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి కర్ర శ్రీహరి, ఫ్యాక్స్ చైర్మన్ పెర్యాల దేవేందర్‌రావు, బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు ఆవుల మహేందర్, రైతుబంధు మండల కోఆర్డినేటర్ పెర్యాల రాజేశ్వర్‌రావు, పార్టీ సీనియర్ నాయకులు కొక్కుల సురేష్, యూత్ అధ్యక్షుడు జాలిగం శంకర్, మాజీ ఎంపీపీ తిప్పారపు శ్రీకాంత్, జిల్లా అటవి పరిరక్షణ కమిటీ మెంబర్ అబ్దుల్ రహీం, మాజీ ఎంపీటీసీ తిప్పారపు నాగరాజు, నాయకులు భీంరెడ్డి రాజిరెడ్డి, తోట ఆంజనేయులు, కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-బెజ్జంకి

మండల కేంద్రంలోని టీటీడీ, నర్మద కల్యాణ మండపాల్లో ఆదివారం జరిగిన ద్యావనపల్లి ప్రణీత-జంగి శ్రీనాథ్, జెల్లా రేణుక-సీత శ్రీకాంత్ యాదవ్ వివాహాలకు ఎమ్మెల్యే రసమయి బాలకిషన్, మాజీ ఎమ్మెల్యే ఆరేపల్లి మోహన్, పీఏసీఎస్ చైర్మన్ తన్నీరు శరత్ రావు, కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, మానకొండూర్ నియోజకవర్గ ఇంచార్జీ కవ్వంపల్లి సత్యనారాయణ హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. సర్పంచ్ ద్యావనపల్లి మంజుల దంపతులు, కాంగ్రెస్,బీఆర్ఎస్ పార్టీల మండలాధ్యక్షులు ముక్కీస రత్నాకర్ రెడ్డి,పాకాల మహిపాల్ రెడ్డి,కాంగ్రెస్,బీఆర్ఎస్ పార్టీల అనుబంధ కమిటీల నాయకుల,రెడ్డి జేఏసీ నాయకులు వారి వేంట పాల్గొన్నారు.

నిరుపేద వివాహానికి పుస్తె మట్టెల అందజేత





నవతెలంగాణ-తొగుట

నిరుపేదలకు తన వంతు సహాయ సహకారులు అందించడం సంతోష కరమని బీఆర్ఎస్ నాయకులు, మాజీ సర్పంచ్ పబ్బతి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. ఆదివారం మండల కేంద్రానికి చెందిన దాసరి మల్లే శం రాజమణి కుమార్తె రేఖ వివాహానికి పుస్తె మట్టెలు, ఆర్థిక సహాయం అందజేశారు. సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ ఎల్లప్పుడూ నిరు పేదలకు తన వంతు సహాయ సహకారులు అందిస్తున్నామన్నారు. బాల్ నర్స య్య,రాములు, నర్సింహులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-తొగుట

బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు మామిడి మోహన్ రెడ్డి సహకారంతో నిరుపేద కుటుంబానికి పుస్తె మట్టెలు అందజేయడం సంతోషంగా ఉందని పిఏసీఎస్ వైస్ చైర్మన్ కుర్మ యాదగిరి అన్నారు. ఆదివారం మండల కేంద్రానికి చెందిన దాసరి మల్లేశం కూతురు వివాహానికి బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు మామిడి మోహన్ రెడ్డి అందిం చిన పుస్తె మట్టెలు వారికి పంపిణీ చేశారు. నిరుపేద ఆడపిల్లలు ఎవరైనా ఉంటే వారికి తన వంతు సహాయంగా పుస్తె మట్టెలు నదజేస్తామని మామిడి మోహన్ రెడ్డి తెలిపినట్లు చెప్పారు. ఈ విషయానికి మండల కేంద్రానికి చెందిన బీఆర్ఎస్ నాయకులు కృతజ్ఞత లు తెలిపారు.

పీడ కలలు కంటున్న రేవంత్‌రెడ్డి

రైతు సమితి రాష్ట్ర నేత దేవి రవీందర్

నవతెలంగాణ -గజ్వేల్

కర్ణాటకలో కాంగ్రెస్ పార్టీ అధికారం వచ్చిందని తెలంగాణలో కూడా అధికారంలోకి వస్తామని ఆ పార్టీ నాయకులు రేవంత్‌రెడ్డి, ఉత్తంకుమార్‌రెడ్డి ఇతర నేతలు పగటి కలలు కంటున్నారని రాష్ట్ర రైతు సమితి సభ్యులు, తెలంగాణ రాష్ట్ర ఎంపీటీసీల వర్కింగ్ ప్రెసిడెంట్ దేవి రవీందర్ అన్నారు. ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ నాయకులు పీడ కలలు కంటున్నారని పేర్కొన్నారు. కర్ణాటకలో బీజేపీ మత పిచ్చితో ఓడిపోయిన తప్ప మీరు ప్రజలకు ఒరిగబెట్టింది ఏమి లేదని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి కేసీఆర్ సంక్షేమ ముందు కాంగ్రెస్, బీజేపీ కుప్పి గంతులు వేస్తున్నారని విమర్శించారు. మరో 20 సంవత్సరాల పాటు బీఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉంటుందని ఆయన జోష్యం చెప్పారు. గజ్వేల్ నియోజకవర్గం తో పాటు జిల్లా అభివృద్ధి, ప్రగతిపై ముఖ్యమంత్రి కెసిఆర్ లక్ష్యం పెట్టుకున్నారని అన్నారు. గజ్వేల్ నియోజకవర్గం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుందని ఆయన చెప్పారు. నియోజకవర్గంలోని 175 గ్రామాలు అభివృద్ధి పదంలో ముందుకు వెళ్తున్నట్లు చెప్పారు. పది సంవత్సరాలుగా తెలంగాణ రాష్ట్రంలో అభివృద్ధితోపాటు స్థానిక సమస్యలపై ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రత్యేక దృష్టి పెట్టి అభివృద్ధి చేయడంతో అందరూ దృష్టి తెలంగాణపై పడిందన్నారు. రైతుల కోసం కొండపోచమ్మ, మల్లన్న సాగర్ జలాశయాల ప్రాజెక్టుల నిర్మాణంతో రైతులు సాగునీరుకు ఇబ్బంది లేకుండా ముఖ్యమంత్రి చేశారన్నారు. అదేవిధంగా ఇంటింటికి మిషన్ భగీరథ తాగునీరు అందించడం గొప్ప విషయం ప్రజలు రోజు కేసీఆర్ను జ్ఞాపకం చేసుకుంటున్నారని ఆయన అన్నారు.. తెలంగాణ రాష్ట్రం తో పాటు గజ్వేల్ అభివృద్ధి బాగుందని ఇదే మాదిరిగా చెయ్యాలని ఇతర రాష్ట్రాల ప్రజా ప్రతినిధులు, అధికారులు బి ఆర్ ఎస్ పార్టీ చేరుతున్నట్లు అని చెప్పారు. ముఖ్యమంత్రి కెసిఆర్, మంత్రి హరీష్ రావు కృషితో గజ్వేల్ అభివృద్ధి అన్ని రంగాల్లో చెబుతుందని ఆయన చెప్పారు.



రేవంత్ రెడ్డి ఖబడ్దార్

నవతెలంగాణ-నంగునూరు

రేవంత్‌రెడ్డి నోటిని అదుపులో పెట్టుకుని మాట్లాడాలని అఖిల భారత యాదవ మహాసభ నంగునూరు మండల అధ్యక్షులు వడితం కిరణ్ కుమార్ యాదవ్ అన్నారు. రేవంత్ రెడ్డి యా దవుల వృత్తిని, జాతిని కించపరిచే విధంగా అను చిత వ్యాఖ్యలను ఖండిస్తూ వెంటనే క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. దున్నపోతుల కాసేది పేడ పిసికేది మానవ నాగరికత అభివృ ద్ధిలో పాడిపంటలు పశు పోషణ వ్యవసాయం అభివృద్ధిలో భాగంగా సమాజం సంక్షేమం కోసం చేసే పనులని వాటిని అవమానిస్తూ అనుచితంగా మాట్లాడటం రేవంత్ రెడ్డి కుసంస్కరానికి, అనాగరిక, అహంభావానికి నిదర్శనమన్నారు. ఇ ట్లాంటి ఆధిపత్యభా వజాలం ఉన్నోడు పా ర్లమెంట్ సభ్యుడికి అన ర్హుడన్నారు. ఒక జాతీయ పార్టీకి రాష్ట్ర అధ్యక్షులుగా ఉండి తన సామాజిక వర్గం మాత్ర మే గొప్పదని ఇటీవల అనేక సందర్భాల్లో మా ట్లాడటం వారి విజ్ఞతకే వదిలేస్తున్నామన్నారు. నిజాయితీకి, ఆత్మగౌర వానికి కట్టుబడే మాజాతి జోలికొస్తే తగిన గుణపాఠం ప్రజాక్షేత్రంలో త్వరలోనే రుచి చూపిస్తామన్నారు.

